APTEL 2009/31957

నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com



చిన్నారుల నవ్వులే సమాజానికి నిజమైన సంపద..!



ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి సంపుటి 20 సంచిక 56 ఆదివారం 15 2026 పేజీలు 8 వెల- 5 రూ

కవితను బహిష్కరించినందుకు కేసీఆర్‌కు

హృదయపూర్వక ధన్యవాదాలు



- కాంగ్రెస్‌కు అనుబంధ సంస్థగా టీఆర్ఎస్ పనిచేస్తోందిలిలి
- రేవంత్ రెడ్డి నేతృత్వంలో అధికార పక్షం దోపిడీలిలి
- కేటీఆర్, హరీశ్‌రావుపై కవిత విమర్శలు ఎందుకు?లిలి
- విజిలెన్స్ నివేదికలు కవితకు ఎలా చేరాయి
- ఆధారాలతో ప్రజల ముందుకు వస్తా.. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

ఆతిథ్య నిర్వహణలో భేష్..

జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌కు సీఎం పురస్కారం.

- సీఐఐ భాగస్వామ్య సదస్సులో అద్భుత ఆతిథ్య సేవలు
- వేలాది మంది జాతీయ, అంతర్జాతీయ అతిథులకు పకడ్బందీ విందు ఏర్పాట్లు
- భోజన ఏర్పాట్లలో ఎక్కడా చిన్నపాటి అసౌకర్యం లేకుండా పర్యవేక్షణ
- ఆంధ్రా సంప్రదాయ వంటకాల రుచులకు విదేశీ దౌత్యవేత్తల ప్రశంసలు
- ఆతిథ్య నిర్వహణలో జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ప్రతిభ



వైద్య రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం

దేశమంతా తెలంగాణ వైపు చూసేలా అభివృద్ధి

ఆరోగ్య రంగంలో మౌలిక సదుపాయాల విస్తరణ

పబ్లిక్ హెల్త్ సైన్సెస్ క్యాంపస్‌కు శంకుస్థాపన



- రాష్ట్రంలో త్వరలో మరిన్ని ఆసుపత్రులు
- పోషకాహార లోపంతో తగ్గుతున్న మానవ ఆయుష్షు
- మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు ప్రజల క్యూ
- పెట్టుబడులకు తెలంగాణ ప్రధాన కేంద్రంగా మారుతోంది
- హైదరాబాద్‌కు ఓఆర్ఆర్ గొప్ప వరం
- 2047 నాటికి దేశంలోనే తెలంగాణ అగ్రస్థానం

హైదరాబాద్ నీలగిరి వార్త

వైద్య రంగంపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. పబ్లిక్ హెల్త్ సైన్సెస్ క్యాంపస్ నిర్మాణానికి శనివారం హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణలో ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పబ్లిక్ హెల్త్ సైన్సెస్ క్యాంపస్ మాస్టర్ ప్లాన్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రంలో త్వరలోనే మరిన్ని హాస్పిటల్స్ రాబోతున్నాయని చెప్పారు. ఆహార కొరత లేదు..కానీ తినే ఫుడ్‌లో న్యూట్రిషన్ కొరత ఉందన్నారు. మన లైఫ్ టైం 70 ఏళ్లకు తగ్గిపోయిందన్నారు. ప్రజలు ఉత్తమ వైద్యం కోసం హైదరాబాద్ వైపు చూస్తున్నారని తెలిపారు. హైదరాబాద్‌కు గొప్ప వరం ఓఆర్ఆర్‌దేశంలోని ఏ రాష్ట్రంతోనూ తెలంగాణకు పోటీ లేదని సీఎం రేవంత్ అన్నారు. హైదరాబాద్‌కు గొప్ప వరం ఒఆర్ఆర్ అని చెప్పారు. పెట్టుబడిదారులు తెలంగాణకు క్యూ కడుతున్నారని పేర్కొన్నారు. 2047లోపు దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా నిలుస్తుందన్నారు. దేశం మొత్తం తెలంగాణ వైపు చూసేలా చేస్తామని సీఎం చెప్పారు.

చాక్లెట్లు, హుక్కా పాట్స్ విక్రయాల ముసుగులో అక్రమ వ్యాపారం



- దుబాయ్ నుంచి భారీగా ఇ-సిగరెట్ల దిగుమతి
- గుడిమల్కాపూర్, మాదాపూర్ కేంద్రంగా దందా
- ప్రధాన నిందితుడితో పాటు ఐదుగురు వర్మర్ల అరెస్ట్
- రూ.7.06 లక్షల విలువైన ఇ-సిగరెట్లు స్వాధీనం
- స్కూటర్, మొబైల్ ఫోన్లు, పేటీఎం మెషిన్లు సీజ్
- విదేశీ సరఫరాదారు షరీఫ్ కోసం పోలీసుల గాలింపు

మిగతా 2లో



చంద్రబాబు మరో క్రెడిట్ చోరీ

- ఏఈఐ ర్యాంకింగ్స్‌ను తన ఘనతగా చెప్పుకోవడంపై జగన్ ఆగ్రహం
- ఏపీకి మూడో స్థానం రావడం వైఎస్సార్‌సీపీ పాలన ఫలితమే
- 2021లో పదో స్థానం.. 2024 నాటికి మూడో స్థానానికి ఏపీ
- ఆరోగ్య సూచీలో 8వ స్థానం నుంచి రెండో స్థానానికి పురోగతి
- సామాజిక, ఆర్థిక భద్రతా సూచీలో దేశంలోనే ఏపీకి అగ్రస్థానం
- లీగల్ రికోర్స్ సూచీలో 15వ స్థానం నుంచి రెండో స్థానానికి ఎదుగుదల
- సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యంతోనే ఈ ఘనత
- గత ప్రభుత్వ విజయాలను కప్పిపుచ్చి తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శ
- ఆధారాలతో సహా సోషల్ మీడియాలో జగన్ ట్వీట్

తాడేపల్లి, నీలగిరి వార్త

చంద్రబాబు మరోసారి క్రెడిట్ చోరీకి పాల్పడ్డారని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్వజమె ఎత్తారు. ఏఈఐ ర్యాంకింగ్స్‌ను చంద్రబాబు తన ఘనతగా చెప్పుకోవటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను వైఎస్ జగన్ ఆధారాలతో పాటు ట్వీట్ చేశారు.ఏఈఐ ర్యాంకింగ్స్‌లో ఏపీకి మూడో

- మిగతా 2లో పేజీలో


నామినేషన్ల వేళ దాడి ముప్పు ఉంటే

అభ్యర్థులకు ఎస్కార్ట్

- ఎన్నికల భద్రతపై ఎస్ఈసీ అనిల్‌చంద్ర పునేఠా ఉన్నతస్థాయి సమీక్ష
- సమస్యాత్మక 12 జిల్లాల పోలీసు అధికారులతో ప్రత్యేక సమావేశం
- దాడి భయం ఉంటే ఎస్పీకి ఫిర్యాదు చేయాలని సూచన
- అభ్యర్థులకు ప్రత్యేక భద్రత, ఎస్కార్ట్ కల్పిస్తామని హామీ
- గత ఎన్నికల ఘర్షణలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు
- పల్నాడు నుంచి రాయలసీమ వరకు జరిగిన ఘటనలపై ఆరా
- నామినేషన్ల ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు
- సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక పోలీసు నిఘా

- ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యం

తిరుపతి, నీలగిరి వార్త న్యూస్ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలు, పెండింగ్‌లో ఉన్న పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) అనిల్‌చంద్ర పునేఠా శనివారం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. తిరుపతి కలెక్టరేట్‌లో జరిగిన ఈ సమావేశానికి, సమస్యాత్మకంగా గుర్తించిన 12 జిల్లాలకు చెందిన ఐజీలు, డీఐజీలు, ఎస్పీలు



హాజరయ్యారు. ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ, నామినేషన్ల ప్రక్రియ, పోలింగ్ సజావుగా సాగేందుకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై పోలీసు అధికారులతో

- మిగతా 2లో పేజీలో



వ్యక్తిగత విమర్శలకు దిగడం లోకేష్ బాధ్యతారాహిత్యం

-ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు రూ.12,400 కోట్లు
-రెండున్నరేళ్లలో చెల్లించింది కేవలం రూ.2,800 కోట్లే
-వైయస్సార్‌సీపీ అధికార ప్రతినిధి జి.శేఖర్‌రెడ్డి



పంచాయతీల్లో అనైతిక ఏకగ్రీవాలకు

అడ్డుకట్ట వేయండి

- అధికార కూటమి పార్టీల బెదిరింపులపై దృష్టిపెట్టాలి
- ప్రతిపక్ష పార్టీ నాయకులకు పోలీసులు రక్షణ కల్పించాలి
- జిల్లా కలెక్టరేట్లలోనూ నామినేషన్లు స్వీకరించాలి
- సీసీ కెమెరాల నిఘాలో ఎంపీపీ ఎన్నికలు నిర్వహించాలి
- వైఎస్సార్‌సీపీ నాయకులు

చంద్రబాబు మరో క్రెడిట్ చోరీ

స్థానం రావటం గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ఘనతేనని వైఎస్ జగన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. కానీ, దీన్ని కూడా తన ఖాతాలో వేసుకునేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని ఆయన మండిపడ్డారు. మరోసారి చంద్రబాబు క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారని విమర్శించారు.

మీ ప్రయత్నం సిగ్గుచేటు..

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో సాధించిన ఘనతలను తన ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేయటం సిగ్గుచేటని వైఎస్ జగన్ ధ్వజమెత్తారు. 2021--24 మధ్యకాలంలో ఏపీ సామాజిక, ఆర్థిక అభివృద్ధిలో గణనీయమైన పురోగతి సాధించింది. ఓపీ జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీ, సెంటర్ ఫర్ న్యూ ఎకనామిక్ స్టడీస్ సంయుక్తంగా రూపొందించిన యాక్సెస్ ఈక్వాలిటీ ఇండెక్స్ నివేదికలో ఏపీకి కీలక గుర్తింపు లభించింది. 2021లో ఏఈఐ సమగ్ర ర్యాంకింగ్స్‌లో పదో స్థానంలో ఉన్న ఏపీ 2024 నాటికి మూడో స్థానానికి చేరుకుంది.

ఈ పురోగతి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలోనిదే

దేశంలోని అన్ని రాష్ట్రాల్లోనూ పదో స్థానం నుంచి మూడో స్థానానికి ఎదిగి అతిపెద్ద పురోగతి సాధించిన రాష్ట్రంగా ఏపీ నిలిచింది. 2021 ఏఈఐ నివేదికలో ఆరోగ్య సూచీలో ఏపీకి 8వ స్థానం లభించింది. 2024 నివేదికలో రాష్ట్రం రెండో స్థానానికి ఎగబాకింది. ఈ పురోగతి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలోనిదే. 2021లో సామాజిక, ఆర్థిక భద్రతా సూచీలో ఏపీకి 11వ స్థానం. 2024 నాటికి దేశంలోనే మొదటి స్థానానికి చేరుకుంది ఏపీ.





సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇవ్వడం వల్లే ఈ ఘనత సాధ్యమైంది. పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు.. కష్టకాలంలోనూ ప్రజల కొనుగోలు శక్తికి భరోసా కల్పించాం. పరిశ్రమలు, తయారీ రంగాలకు ప్రోత్సాహం ఇచ్చాం. దక్షిణ భారతదేశంలోనే వేగవంతమైన వృద్ధి జరిగింది. ఉపాధి అవకాశాలు, సామాజిక భద్రత పెరగడానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ విధానాలే కారణం. 2021లో లీగల్ రికార్స్ సూచీలో ఏపీకి 15వ స్థానం. 2024 నివేదికలో రెండో స్థానానికి చేరుకుంది రాష్ట్రం. అన్ని కీలక సామాజిక, మానవ అభివృద్ధి సూచీల్లోనూ ఏపీ గణనీయమైన పురోగతి సాధించింది. ఏపీ అభివృద్ధి కోసం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన కృషిని చంద్రబాబు తన ఘనతగా ప్రచారం చేసుకుంటున్నారు. మా పాలనలో సాధించిన విజయాలను కప్పిపుచ్చి రాష్ట్రం వెంటిలేటర్‌పై ఉందంటూ తప్పుడు ప్రచారం చేశారు. 2019--24 మధ్య సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యమివ్వడం వల్లే రాష్ట్రం సామాజిక, ఆర్థిక రంగాల్లో ముందడుగు వేసింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో సాధించిన ఫలితాలకు ఏఈఐ నివేదికే నిదర్శనం' అని వైఎస్ జగన్ స్పష్టం చేశారు.

చాక్లెట్లు, హుక్కా పాట్స్ విక్రయాల ముసుగులో అక్రమ వ్యాపారం

హైదరాబాద్, నవంబరు 14: నగరంలో నిషేధిత ఇ-సిగరెట్ల అక్రమ వ్యాపారం గుట్టును గొల్కొండ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు రట్టు చేశారు. గుడిమల్కాపూర్, మాదాపూర్ ప్రాంతాలను కేంద్రంగా చేసుకుని సాగుతున్న ఈ అక్రమ దందాపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. ఈ క్రమంలో నానాల్ నగర్‌లోని ఒలివ్ ఆసుపత్రి సమీపంలో ఉన్న 'స్మోక్ వాల్ట్' షాపుపై గొల్కొండ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు, గుడిమల్కాపూర్ పోలీసులతో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించారు. చాక్లెట్లు, హుక్కా పాట్స్ విక్రయాల వ్యాపారం ముసుగులో నిషేధిత ఇ-సిగరెట్లను అక్రమంగా విక్రయిస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ఈ వ్యవహారంలో ప్రధాన నిందితుడు అబ్దుల్లా అర్షద్‌తో పాటు మరో ఐదుగురు వర్ధర్లను పోలీసులు అరెస్ట్ చేశారు. దుబాయ్‌లో ఉంటున్న తన స్నేహితుడు షరీఫ్ సహకారంతో బల్క్ పరిమాణంలో ఇ-సిగరెట్లను నగరానికి తెప్పించి, ఇక్కడి వివిధ ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు గుర్తించారు. గుడిమల్కాపూర్‌తో పాటు మాదాపూర్ ప్రాంతాల్లోనూ ఈ అక్రమ వ్యాపారాన్ని విస్తరించినట్లు పోలీసుల దర్యాప్తులో వెలుగులోకి వచ్చింది. దాడుల సందర్భంగా నిందితుల వద్ద నుంచి సుమారు రూ. 7,06,800 విలువైన వివిధ రకాల నిషేధిత ఇ-సిగరెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు 1,000 నాజదీ పేపర్లు, ఏడు మొబైల్ ఫోన్లు, అక్రమ సరఫరాకు ఉపయోగిస్తున్న సుజుకి యాక్సెస్ 125 స్కూటర్ (ఎ+-08-నూ+-9032), రెండు పేటీఎం స్వైపింగ్ మెషిన్లను సీజ్ చేశారు. విదేశాల నుంచి ఇ-సిగరెట్లను బల్క్‌గా తెప్పించి నగరంలో విక్రయిస్తున్న ఈ ముఠా కార్యకలాపాలపై పోలీసులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనపై గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్‌లో దీమీ 223, నాజుజ యాక్ట్-2019 కింద కేసు నమోదు చేశారు. ప్రధాన నిందితుడికి సహకరిస్తూ దుబాయ్ నుంచి ఇ-సిగరెట్లను సరఫరా చేస్తున్న షరీఫ్ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

పంచాయతీల్లో అనైతిక ఏకగ్రీవాలకు అడ్డుకట్ట వేయండి

అమరావతి, భీమోదయం: పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవాల కోసం అధికార కూటమి పార్టీలు పోలీసు, అధికార యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకుని ప్రతిపక్ష అభ్యర్థులను బెదిరిస్తున్నాయని వైఎస్సార్‌సీపీ నాయకులు విమర్శించారు. రాష్ట్రంలో జరుగుతున్న తొలి విడత పంచాయతీ ఎన్నికలు పూర్తిగా స్వేచ్ఛగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా ఎన్నికల కమిషన్ తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి, పార్టీ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు నారాయణమూర్తి తదితరులతో కూడిన బృందం వైఎస్సార్‌సీపీ నాయకుల బృందం వినతిపత్రం సమర్పించింది. సమస్యాత్మక, సున్నితమైన గ్రామాల్లో అభ్యర్థులకు జిల్లా కలెక్టరేట్లలో కూడా నామినేషన్లు దాఖలు చేసే అవకాశం కల్పించాలని కోరారు. ఎన్నికల ప్రక్రియ మొత్తాన్ని సీసీ కెమెరాల నిఘాలో నిర్వహించడంతో పాటు వెబ్‌కాస్టింగ్ చేపట్టి, ఫుటేజీని భద్రపరచాలని విజ్ఞప్తి చేశారు. గత ఎన్నికల్లో ఎదురైన అనుభవాల నేపథ్యంలో కదిరి నియోజకవర్గంలోని టై అయిన ఎంపీటీసీ స్థానాల్లో ఎంపీపీ ఎన్నికల సమయంలో ప్రత్యేక భద్రత కల్పించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు, ప్రజాప్రతినిధులను హౌస్ అరెస్టులు చేయడం, నామినేషన్ పత్రాలను చింపడం, తప్పుడు కేసులతో భయభ్రాంతులకు గురిచేయడం వంటి చర్యలను అరికట్టాలని స్పష్టం చేశారు.

ఎన్నికల కమిషన్ ఈ ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకుని ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగేలా చూడాలని వైఎస్సార్‌సీపీ నాయకులు డిమాండ్ చేశారు. గత ఎన్నికల్లో జరిగిన హౌస్ అరెస్టులు, నామినేషన్ పత్రాల చింపివేత, దౌర్జన్యాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని ఎన్నికల సంఘం కార్యదర్శి హామీ ఇచ్చార ు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నామినేషన్ దాఖలు చేసినప్పటి నుంచి ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు అభ్యర్థులకు పోలీసు రక్షణ కల్పించాల్సి ఉండగా,

కొందరు పోలీసులు వారిని బెదిరించడం, తప్పుడు కేసులు పెట్టడం దురదృష్టకరం. పంచాయతీ ఎన్నికల్లో పార్టీ గుర్తులు లేకపోయినా వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను పోటీ నుంచి తప్పించేందుకు సీఐ, డీఎస్పీ, ఎస్ఐ స్థాయి అధికారులు ఎందుకు బెదిరింపులకు పాల్పడుతున్నారో చెప్పాలి. అధికారులకు ప్రజాస్వామ్యబద్ధంగా విధులు నిర్వహించాల్సిన బాధ్యత ఉందే తప్ప అధికార పార్టీకి బానిసలుగా పనిచేయాల్సిన అవసరం లేదు.

రాప్తాడు బాధితురాలి ఆరోగ్యంలో మెరుగుదల

-మంత్రి సత్యకుమార్ యాదవ్

అమరావతి, : రాప్తాడు బాధితురాలి ఆరోగ్య పరిస్థితి రోజురోజుకూ మెరుగుపడుతోందని ఏపీ వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.
బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాప్తాడు బాధితురాలి ఆరోగ్య పరిస్థితిపై మంత్రి సత్యకుమార్ స్పందించారు. బాధితురాలి రక్తహీనత సమస్య తగ్గుముఖం పడుతోంది. హీమోగ్లోబిన్ స్థాయి 9.5కు చేరింది. గతంలో 174గా ఉన్న సీఆర్‌పీ స్థాయి ప్రస్తుతం 46. 38కు చేరింది. వెంటిలేటర్ సహాయం లేకుండానే ఆక్సిజన్‌ను తీసుకుంటోంది. వైద్యుల సహాయంతో నెమ్మదిగా నడుస్తోంది.



నొప్పి, ఆందోళనను తగ్గించేందుకు వైద్యులు మందులతో పాటు ఫిజియోథెరపీని కూడా చేయిస్తున్నారు అని మంత్రి సత్యకుమార్ బాలిక ఆరోగ్య పరిస్థితిని వెల్లడించారు.

వ్యక్తిగత విమర్శలకు దిగడం లోకేష్ బాధ్యతారాహిత్యం

తాడేపల్లి, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ ప్రశ్నిస్తే సమాధానం చెప్పాల్సిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, తల్లి చెల్లి అంటూ వ్యక్తిగత విమర్శలకు దిగడం ఆయన బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని వైయస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జి.శేఖర్‌రెడ్డి మండిపడ్డారు. ఈ రెండున్నరేళ్లలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఎంత ఉన్నాయి, ఇప్పటివరకు ఎంత చెల్లించారు, ఇంకా ఎంత చెల్లించాల్సి ఉందన్న ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం నారా లోకేష్‌కు లేదా అని నిలదీశారు. రూ.5 వేల కోట్లు చెల్లించామని గొప్పలు చెప్పుకుంటున్న లోకేష్ అందుకు సంబంధించిన బడ్జెట్ వివరాలు, నిధుల విడుదల ఆధారాలను ఎందుకు బయట పెట్టడం లేదని ప్రశ్నించారు. విద్యార్థుల సమస్యలకు సమాధానం చెప్పుకుండా వ్యక్తిగత దూషణలకు దిగడం మానుకుని, విద్యార్థుల పక్షాన బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన శేఖర్‌రెడ్డి హితవు పలికారు.
కుప్పం నుంచి కురుపాం వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ కళాశాలల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కారణంగా పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఫీజులు చెల్లించలేదనే కారణంతో విద్యార్థులను తరగతి గదుల్లోకి అనుమతించకుండా, పరీక్షలకు హాల్‌టికెట్లు ఇవ్వకుండా, సర్టిఫికెట్లు నిలిపివేస్తున్నారు. చిత్తూరులోని ఓ ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫీజుల ఒత్తిడిని తట్టుకోలేక ఇద్దరు పేద విద్యార్థినులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన పరిస్థితి ఏర్పడింది. ఈ దారుణానికి బాధ్యత వహించాల్సింది విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కాదా?ప్రచార ఆర్భాటాలకు మాత్రం వందల కోట్లు ఖర్చు చేయడానికి డబ్బులు ఎక్కడి నుంచి వస్తున్నాయని ప్రశ్నించారు. చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద సుమారు రూ.9,100 కోట్లు, మూడు విద్యా సంవత్సరాలకు సంబంధించి వసతి దీవెన కింద రూ.3,300 కోట్లు కలిపి రూ.12,400 కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోయాయి. రూ.5 వేల కోట్లు ఫీజు బకాయిలు చెల్లించామని చెబుతున్న నారా లోకేష్ ఆ మాటలకు ఆధారాలు చూపించాలి. కాగ్ లెక్కల ప్రకారం 2024--25లో ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద చెల్లించింది కేవలం రూ.1,771 కోట్లు మాత్రమే. మొత్తంగా రెండున్నరేళ్లలో చెల్లించింది మొత్తంగా విద్యార్థులకు రూ.9,600 కోట్లు బకాయిలు చెల్లించాల్సి ఉంది. కానీ ఇప్పుడు విద్యార్థుల చదువులకు అవసరమైన నిధులు విడుదల చేయకుండా వారి భవిష్యత్తుతో చంద్రబాబు, నారా లోకేష్ చెలగాట మాడుతున్నారు.

రూ. 5 వేల కోట్లు ఎవరికి చెల్లించావో చూపించాలి:

నిజంగా రూ.5 వేల కోట్లు చెల్లించి ఉంటే ఏ బడ్జెట్ నుంచి నిధులు విడుదల చేశారో, ఎప్పుడు చెల్లించారో ఆధారాలతో శ్వేతపత్రం విడుదల చేసే దమ్ము,
ధైర్యం నారా లోకేష్‌కు ఉందా? పేద విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల గురించి జగన్‌గారు ప్రశ్నిస్తే సమాధానం చెప్పాల్సిన నారా లోకేష్ వ్యక్తిగత విమర్శలకు దిగడం సిగ్గుచేటు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశంపై మాట్లాడకుండా కుటుంబ సభ్యుల ప్రస్తావన తీసుకురావడం ఆయన బాధ్యతారాహిత్యానికి నిదర్శనం అని జి.వీరశేఖర్‌రెడ్డి ఆక్షేపించారు.

కోస్తాంధ్రకు తుపాను హెచ్చరిక..!

చెందుతుందని ఐఎండీ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ వ్యవస్థ కారణంగా అండమాన్ నికోబార్ దీవుల్లో నవంబర్ 16 వరకు భారీ వర్షాలు కొనసాగుతాయని తెలిపారు.
మత్స్యకారులకు తీవ్ర హెచ్చరికలు
తుపాను నేపథ్యంలో సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, అలల ఉద్ధృతి తీవ్రంగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇప్పటికే వేటకు వెళ్లిన మత్స్యకారులు నవంబర్ 15వ తేదీలోగా సురక్షితంగా తీరానికి తిరిగి రావాలని స్పష్టం చేసింది. అలాగే, మత్స్యకారులు తదుపరి ఆదేశాలు వచ్చేవరకు సముద్రంలోకి వెళ్లరాదని కఠిన హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా నవంబర్ 17 వరకు అండమాన్ సముద్రంలోకి, నవంబర్ 15 నుంచి 18 వరకు ఆగ్నేయ బంగాళాఖాతంలోకి, నవంబర్ 16 నుంచి 19 వరకు మధ్య బంగాళాఖాతంలోకి వేటకు వెళ్లడం అత్యంత ప్రమాదకరమని అధికారులు సూచించారు.ఇటీవలే 'అర్నాబ్', 'మురసు' తుపానులు ఆంధ్రప్రదేశ్, ఒడిశా సహా పలు రాష్ట్రాల్లో తీవ్ర నష్టాన్ని సృష్టించిన విషయం తెలిసిందే. ఈ అనుభవాల దృష్ట్యా తాజా హెచ్చరికలను తీవ్రంగా పరిగణించి, తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ సూచనలను పాటించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

నామినేషన్ల వేళ దాడి ముప్పు ఉంటే అభ్యర్థులకు ఎస్కార్ట్

ఆయన సమగ్రంగా చర్చించారు. సమీక్ష ముగిసిన అనంతరం పునేఠా మీడియాతో మాట్లాడుతూ కీలక వివరాలను వెల్లడించారు. గతంలో జరిగిన ఎన్నికల అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో పల్నాడు నుంచి రాయలసీమ వరకు కొన్ని గొడవలు జరిగాయి. సమస్యాత్మక 12 జిల్లాల ఎస్పీలతో ప్రత్యేకంగా మాట్లాడాం. పంచాయతీ ఎన్నికల సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించాం. నామినేషన్ల సమర్పణకు ఎవరైనా ప్రత్యేక ఎస్కార్ట్ కావాలంటే కల్పిస్తాం. దాడి ముప్పు ఉందని ఎస్పీకి చెబితే అభ్యర్థులకు ప్రత్యేక భద్రత కల్పిస్తారని ఎస్ఈసీ అనిల్‌చంద్ర పునేఠా స్పష్టం చేశారు.గత ఎన్నికల్లో చోటుచేసుకున్న ఘర్షణలు పునరావృతం కాకుండా క్షేత్రస్థాయిలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పోలీసు యంత్రాంగాన్ని ఎస్ఈసీ ఆదేశించారు. నామినేషన్ దాఖలు చేసే సమయంలో అభ్యర్థులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా చూడాలని, సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఉంచి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పూర్తయ్యేలా బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఆతిథ్య నిర్వహణలో భేష్..

జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌కు సీఎం పురస్కారం..

శ్రీకాకుళం, విశాఖపట్నం (నవంబర్ 14):
ప్రతిష్టాత్మక సీఐఐ భాగస్వామ్య సదస్సుకు విశాఖపట్నంలో జరిగింది ఈ కార్యక్రమానికి తరలివచ్చిన వేలాది మంది జాతీయ, అంతర్జాతీయ అతిథులకు ఆతిథ్యం అందించడంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన శ్రీకాకుళం జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా అభినందించి, అవార్డుతో సత్కరించారు.సదస్సు ప్రాంగణంలో వివిధ దేశాల నుంచి విచ్చేసిన దౌత్యవేత్తలు, పారిశ్రామికవేత్తలు, ప్రతినిధులకు భోజనాల విషయంలో ఎక్కడా ఏ చిన్న అసౌకర్యం తలెత్తకుండా, ఒక్క విమర్శకూ తావులేకుండా ఆయన పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. మన సంప్రదాయ ఆంధ్రా వంటకాలను ఎంతో రుచికరంగా, నాణ్యతతో అందించడంతో చాలామంది విదేశీ దౌత్యవేత్తలు, అతిథులు విందు అద్భుతంగా ఉందంటూ ప్రశంసలు కురిపించారు. మన ఆతిథ్య వైభవాన్ని ప్రపంచ దేశాల ప్రతినిధులకు పరిచయం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు.
సమయస్ఫూర్తితో, సమర్థవంతమైన ప్రణాళికతో విందు ఏర్పాట్లను పర్యవేక్షించిన జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ సేవలను గుర్తించిన ప్రభుత్వం ఆయనకు ఈ పురస్కారాన్ని అందించింది. జాతీయ స్థాయి సదస్సులో శ్రీకాకుళం జిల్లా అధికార యంత్రాంగం కీర్తిని ఇనుమడింపజేస్తూ సీఎం చేతులమీదుగా అవార్డు అందుకున్న జాయింట్ కలెక్టర్‌కు సహచర అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

కవితను బహిష్కరించినందుకు కేసీఆర్‌కు


హృదయపూర్వక ధన్యవాదాలు

కవితను పార్టీ నుంచి బహిష్కరించినందుకు కేసీఆర్‌కు బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. దుర్మార్గమైన దోపిడీ, పెనుముప్పు నుంచి రక్షించారని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి సౌజన్యంతో పాంచజన్యం ఎజెండాతో బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేశారు, ఆధారాలు ప్రజల ముందు బయటపెడతానన్నారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలో అధికార పక్షం దోపిడీ నిరంతరంగా సాగుతోంది. ఎన్ని కేసులు పెట్టినా, ఇబ్బంది పెట్టినా బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.

అధికార పక్షంపై దోపిడీ చేయాల్సిన కవిత... బీఆర్ఎస్ పార్టీని విమర్శిస్తున్నారు. తండ్రి కేసీఆర్‌తోపాటు కేటీఆర్, హరీశ్ రావును విమర్శిస్తున్నారు. కాంగ్రెస్ కు నాలుగో అనుబంధ సంస్థగా టీఆర్ఎస్, రేవంత్ రక్షణ సేనగా పనిచేస్తోంది. కేటీఆర్, హరీశ్ రావుపై నిత్యం గళమెత్తుతున్న టీఆర్ఎస్... కాంగ్రెస్‌కు అనుబంధ సంస్థ కాకపోతే మరేమిటి..? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.

2012లో ఆడి కోర్ ఇన్ ఫ్రా కంపెనీకి రేవంత్ రెడ్డి డైరెక్టర్, 2010 లో కవిత డైరెక్టర్, సూదిని సృజన్ రెడ్డి ఇంకో డైరెక్టర్... ఇది కల్పితం కాదు. రూ.1000 కోట్ల కాలువ పని సృజన్ రెడ్డికి వచ్చే వరకు కవిత వదల్లేదు. మల్లన్నసాగర్ ప్రాజెక్టు భూకంపం వచ్చిన ప్రాంతంలో నిర్మించారని కవిత అన్నారు. కేంద్ర జలసంఘం, జీఎస్ఐ నుంచి అనుమతులు వచ్చిన తర్వాతే 50 టీఎంసీల జలాశయం కట్టాలని నిర్మించారు.కేసీఆర్ ఆదేశాలు, హరీశ్ రావు పర్యవేక్షణలో ఇంజనీర్లు నిర్ణయం తీసుకున్నారు విజిలెన్స్ విభాగం నివేదికలను సీఎంకు పంపుతుంది కానీ, రహస్యంగా తయారు చేసిన ఆ నివేదికలు కవితకు ఎలా వచ్చాయి..? రేవంత్ రెడ్డి ఇచ్చినట్లే కదా... అధికారిక రహస్యాల ఉల్లంఘన కాదా..? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ జట్టుకు ఆర్ట్స్ కళాశాల విద్యార్థి.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాలకు చెందిన విద్యార్థి రాష్ట్రస్థాయి వాలీబాల్ జట్టుకు ఎంపికయ్యాడు. కళాశాలలో బీఏ మొదటి సంవత్సరం చదువుతున్న నందు ఈ నెల 2, 3 తేదీల్లో హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి వాలీబాల్ జట్టు ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ, విద్యతోపాటు క్రీడారంగంలోనూ విద్యార్థులు ప్రతిభను చాటుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికైన నందును అభినందిస్తూ, భవిష్యత్తులో జాతీయస్థాయిలోనూ రాణించి కళాశాలకు, విశ్వవిద్యాలయానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు కళాశాల అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్.ఎన్. రెహమాన్, ఫిజికల్ డైరెక్టర్ ఏటిబీటీ ప్రసాద్ తదితరులు పాల్గొని నందును అభినందించారు.

వరంగల్ లక్ష్మీపురం పండ్ల మార్కెట్ అసంపూర్ణ నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని.

వరంగల్ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిరసన.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ పండ్ల మార్కెట్ నిర్మాణం ఎప్పుడు పూర్తి చేస్తారు. ఐదేళ్లుగా నూతన మార్కెట్ భవనాల కోసం ఎదురుచూస్తున్న వ్యాపారులు బీఆర్ఎస్ హయాంలో పాత మార్కెట్ కూల్చివేత కొత్త భవనాల నిర్మాణానికి హామీ ప్రభుత్వం మారినా మారని మార్కెట్ పరిస్థితిబీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల నిర్లక్ష్యంపై బీజేపీ ఆగ్రహం మార్కెట్ నిర్మాణ పనుల్లో జాప్యంపై బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ప్రశ్నలు
మార్కెట్ నిర్మాణం చేపట్టి వ్యాపారులకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్
ఐదేళ్లుగా మార్కెట్ నిర్మాణం పూర్తి చేయకపోవడంపై బీజేపీ నేతల నిరసన. వరంగల్ పండ్ల మార్కెట్ సమస్యపై ప్రభుత్వాలు స్పందించాలని బీజేపీ డిమాండ్ వరంగల్ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెంటనే రాజీనామా చేయాలని నినాదాలు. ఈ కార్యక్రమంలో పండ్ల వ్యాపారులు, బిజెపి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

రచనా రంగంలో కోల సింధు సరికొత్త అడుగు.. పుస్తకాన్ని ఆవిష్కరించిన కేటీఆర్!

చిన్న వయసులోనే రచనా ప్రతిభకు గుర్తింపు..

సివిల్స్ లక్ష్య సాధనకు కేటీఆర్ అభినందనలు..

రామగుండం నియోజకవర్గానికి గర్వకారణంగా నిలిచిన వేమునూర్ గ్రామ యువతి.



నిలగిరి వార్త : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : నవంబర్ 12:
రచనా రంగంలో తనదైన ముద్ర వేస్తూ, మరోవైపు అఖిల భారత పౌర సేవల పరీక్షలో విజయం సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న వేమునూర్ గ్రామానికి చెందిన యువతి కోల సింధుకు అరుదైన గౌరవం లభించింది. ఆమె రచించిన “అన్ డిఫైనబుల్ గర్ల్” పుస్తకాన్ని బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) గురువారం ఘనంగా ఆవిష్కరించారు. రామగుండం నియోజకవర్గంలోని వేమునూర్ గ్రామ సర్పంచ్ కోల లత కోడలు, కోల మహేష్--లక్ష్మీ దంపతుల కుమార్తె అయిన సింధు చిన్న వయసులోనే రచనా రంగంపై ఆసక్తి పెంచుకుని పుస్తక రచన చేపట్టడం విశేషం. ఈ సందర్భంగా పుస్తకాన్ని ఆవిష్కరించిన కేటీఆర్ ఆమె ప్రతిభను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా ప్రతిష్టాత్మకమైన అఖిల భారత పౌర సేవల పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఒకవైపు రచనా రంగంలో ప్రతిభను చాటుకుంటూ, మరోవైపు ఉన్నత లక్ష్యంతో నిరంతరం కృషి చేస్తున్న కోల సింధు నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని పలువురు ప్రశంసించారు.
ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వల్లా హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల నవ్వులే సమాజానికి నిజమైన సంపద..!


బాలల భవిష్యత్తుకు ప్రేమ, ఆప్యాయత, ప్రోత్సాహం ఎంతో అవసరం: సర్పంచ్ గుంట బాపు..

సోమనపల్లి అంగన్వాడీ కేంద్రంలో సందడిగా బాలల దినోత్సవ వేడుకలు..

చిన్నారులతో పాటలు పాడుతూ ఆటపాటల్లో పాల్గొన్న సర్పంచ్..

స్వీట్లు పంపిణీ చేసి పూలతో ఆశీర్వాదం..





నిలగిరి వార్త : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : నవంబర్ 14: చిన్నారుల ముఖాల్లో చిరునవ్వులు వెల్లివిరియడం కంటే గొప్ప ఆనందం మరొకటి లేదని, వారి సంతోషమే సమాజానికి నిజమైన వేడుక అని సోమనపల్లి గ్రామ సర్పంచ్ గుంట బాపు అన్నారు. బాలలే దేశానికి రేపటి పౌరులని, వారి సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం సోమనపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గుంట బాపు ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. పిల్లలతో సరదాగా ముచ్చటిస్తూ, వారితో కలిసి పాటలు పాడుతూ, ఆటపాటల్లో సందడి చేశారు. అనంతరం చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేసి, పూలతో ఆశీర్వదించారు. సర్పంచ్ ఆప్యాయతతో చిన్నారుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది.

చిన్నారుల ఎదుగుదలకు సమాజం అండగా నిలవాలి
ఈ సందర్భంగా సర్పంచ్ గుంట బాపు మాట్లాడుతూ.. బాల్యం ప్రతి ఒక్కరి జీవితంలో అమూల్యమైన దశ అని పేర్కొన్నారు. ఈ సమయంలో పిల్లలకు అందించే ప్రేమ, ఆప్యాయత, ప్రోత్సాహం వారి జీవితానికి బలమైన పునాదులుగా నిలుస్తాయని తెలిపారు. చిన్నారుల ఆరోగ్యం, పోషణ, ప్రాథమిక విద్య, మానసిక వికాసంలో అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు. తల్లిదండ్రులు తమ పిల్లల్లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని, వారిపై అనవసర ఒత్తిడి తీసుకురాకుండా ఆటపాటలతో కూడిన ఆహ్లాదకర వాతావరణంలో ఎదిగేలా చూడాలని సూచించారు. నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, మంచి నడవడికతో చిన్నారులను తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు, అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని అన్నారు. గ్రామంలోని బాలల సంక్షేమం, అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు, అంగన్వాడీ టీచర్ శశికళ, తదితరులు పాల్గొన్నారు. చిన్నారుల ఆటపాటలు, కేరింతలు, చిరునవ్వుల మధ్య బాలల దినోత్సవ వేడుకలు ఉత్సాహభరితంగా ముగిశాయి.

కరీంనగర్ జోన్ పరిధిలో ఘనంగా నారాయణ ప్రీమియర్ లీగ్ పోటీలు

ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు



కరీంనగర్ ప్రతినిది నీలగిరి వార్త నవంబర్ 14:
కరీంనగర్ జోన్ పరిధిలోని నారాయణ పాఠశాలల విద్యార్థులకు నగరంలో అట్టహాసంగా నారాయణ ప్రీమియర్ లీగ్ ఆటల పోటీలు ఘనంగా నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం క్రీడల్లో పాల్గొన్న విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నారాయణ విద్యాసంస్థల జిఎం గోపాల్ రెడ్డి మాట్లాడుతూ నారాయణ విద్యాసంస్థల్లో విద్యార్థులకు చదువుతో పాటు క్రీడా కార్యక్రమాలు,నైపుణ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నారాయణ విద్యా సంస్థల్లో ప్రతి సబ్జెక్టులో విద్యార్థులకు విషయ బోధనలో ఇంటరాక్టివ్ పద్ధతిలో నేర్పిస్తున్నామని,విద్యార్థుల పాఠ్యాంశ నైపుణ్యాల మెరుగు కోసం అనుభవజ్ఞులైన నిష్ణాతులతో శిక్షణ కార్యక్రమాలు చేపట్టి తద్వారా ప్రయోజనాలు పొందేలా కృషి చేస్తున్నామన్నారు. విద్యార్థుల భవిష్యత్తు, సర్వతోముఖాభివృద్ధి కోసం నారాయణ విద్యాసంస్థల్లో కంప్యూటర్ పరిజ్ఞానంతో పాటు విద్యార్థి దశలోనే ఒత్తిడి తట్టుకునేలా మానసిక వికాస కార్యక్రమాలు చేపట్టామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్జిఎఫ్ సెక్రెటరీ బన్సిలాల్,ఎచ్ఆర్ మౌళి,డిజిఎం వెంకట రమణ రెడ్డి, ఏజిఎం చైతన్య రావు, ఆర్ఐ సత్యం రావు,పాఠశాలల ప్రిన్సిపాల్ లు,అకడమిక్ డీన్ లు,ఏవోలు పాల్గొన్నారు.

వినికిడి లోపం ఉన్నవారికి అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి రావాలి

కాక్లియర్ ఇంప్లాంట్ చికిత్సను మరింత ఖర్చు తగ్గించి పేదలకు చేరువ చేయాలి.

క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తించేలా ఆసుపత్రుల్లో సమర్థవంతమైన స్క్రీనింగ్ వ్యవస్థ ఉండాలి.

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. వినికిడి లోపంతో బాధపడుతున్న వారికి అత్యాధునిక వైద్య సాంకేతికతతో మెరుగైన చికిత్స అందుబాటులోకి రావాలని, ముఖ్యంగా కాక్లియర్ ఇంప్లాంట్ వంటి ఖరీదైన చికిత్సలను మరింత ఖర్చు తగ్గించి పేద, మధ్యతరగతి ప్రజలకు చేరువ చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. వైద్య రంగంలో నిరంతర పరిశోధనలు, వ్యాధుల మూలకారణాల గుర్తింపు, ముందస్తు వ్యాధి నిర్ధారణకు ప్రాధాన్యత ఇవ్వాలని వైద్యులకు పిలుపునిచ్చారు. హనుమకొండ బాలసముద్రంలోని సేవకా రీజెన్సీ, రాయల్ డెక్కన్ హోటల్స్‌లో అపర్ణ ఈఎన్‌టీ హాస్పిటల్, అపర్ణ రాయ్ ఈఎన్‌టీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ూూ× తెలంగాణ సహకారంతో నిర్వహించిన ‘జ× ఫ్రంటియర్స్--2026’ సదస్సుకు ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ వరంగల్ వైద్య రంగానికి విశేష సేవలందించిన సీనియర్ వైద్యులు, నిపుణులు ఇక్కడ ఉండటం గర్వకారణమన్నారు. సీనియర్ వైద్యుల అనుభవం, మార్గదర్శకత్వం యువ వైద్యులకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం అనేక వ్యాధులకు లక్షణాల ఆధారంగా చికిత్స అందిస్తున్నప్పటికీ, వ్యాధి అసలు కారణాన్ని గుర్తించి శాశ్వత పరిష్కారం చూపే దిశగా వైద్య పరిశోధనలు మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. పేషెంట్‌కు తాత్కాలిక ఉపశమనం కల్పించడమే కాకుండా, పూర్తి ఆరోగ్యాన్ని అందించే చికిత్సా విధానాలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. పర్యావరణ కాలుష్యం, ఆహార కల్తీ, ప్లాస్టిక్ వినియోగం, మైక్రోప్లాస్టిక్స్ వంటి అంశాలు ప్రజారోగ్యంపై చూపుతున్న ప్రభావాలపై కూడా వైద్యులు పరిశోధనలు చేయాలని సూచించారు. క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించడం అత్యంత కీలకమని, ఇందుకోసం ప్రభుత్వ వైద్య వ్యవస్థలో క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు కావాలని ఎంపీ స్పష్టం చేశారు. క్యాన్సర్ ముదిరిన తర్వాత చికిత్స కోసం లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుందని, దీనివల్ల బాధిత కుటుంబాలతో పాటు ప్రభుత్వంపైనా ఆర్థిక భారం పడుతుందన్నారు. అదే వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తిస్తే తక్కువ ఖర్చుతో మెరుగైన చికిత్స అందించే అవకాశం ఉంటుందని వివరించారు. పార్లమెంటరీ స్థాయి ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిటీలో సభ్యురాలిగా ఉన్న తాను ఈ అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావిస్తున్నానని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ పేరుకే పరిమితం కాకుండా, ప్రజలకు వాస్తవంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మహిళల్లోనూ గొంతు క్యాన్సర్ వంటి వ్యాధులు కనిపిస్తున్న నేపథ్యంలో, క్యాన్సర్‌పై అవగాహన, ముందస్తు పరీక్షలు, నివారణ చర్యలను అన్ని శాఖలు సమన్వయంతో చేపట్టాలని కోరారు. కాక్లియర్ ఇంప్లాంట్ చికిత్స ఖరీదైనదని పేర్కొన్న ఎంపీ.. ప్రస్తుతం ప్రైవేటు వైద్య రంగంలో ఈ చికిత్సకు సుమారు రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు ఖర్చవుతోందని, ప్రభుత్వ వైద్య వ్యవస్థలోనూ ఒక కేసుకు సుమారు రూ.6 లక్షల వ్యయం అవుతోందని తెలిపారు. పుట్టుకతోనే వినికిడి లోపం ఉన్న చిన్నారులకు ఈ చికిత్స ఎంతో ప్రయోజనకరమని, అయితే ఆర్థిక పరిస్థితుల కారణంగా ఏ ఒక్కరూ ఈ అవకాశాన్ని కోల్పోకూడదన్నారు. భవిష్యత్తులో ఈ చికిత్స ఖర్చు మరింత తగ్గి, ప్రభుత్వానికి ఆర్థిక భారం కాకుండా, పేద కుటుంబాలకు సైతం సులభంగా అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అపర్ణ ఈఎన్‌టీ హాస్పిటల్, అపర్ణ రాయ్ ఫౌండేషన్ ప్రతినిధులను, ప్రముఖ వైద్యులు డాక్టర్ మోహన్ కామేశ్వరన్, ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ సుదీప్, డాక్టర్ ద్వారకనాథ్, డాక్టర్ కాళీప్రసాద్, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ రణవీర్ సింగ్, డాక్టర్ ఏకనాథం తదితరులను పాల్గొన్నారు.

పెట్రోలియం, సహజవాయువు పార్లమెంటరీ స్థాయీ సంఘం సమావేశంలో పాల్గొన్న ఎం.పీ. వద్దిరాజు రవిచంద్ర.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
పశ్చిమాసియాలో ఇంకా కూడా కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా క్రూడాయిల్,వంటగ్యాస్ రవాణా,వాటి ఉత్పత్తులు,సరఫరాల కుకొరత, ఆటంకాలు తలెత్తకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకో వాల్సిందిగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.పెట్రోలియం, సహజవాయువు పార్లమెంటరీ స్థాయీ సంఘం పార్లమెంట్ ప్రాంగణంలోని అనెక్స్ హాలులో శుక్రవారం సమావేశమైంది.సంఘం ఛైర్మన్ సునీల్ దత్తాత్రే తర్కరే అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఎంపీ రవిచంద్ర హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా దేశంలో పెట్రోలియం,డీజీల్, వంటగ్యాస్ సరఫరాలకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా కేంద్ర ప్రభుత్వానికి సలహాలిచ్చారు. వంటగ్యాస్ కొరత చోటుచేసుకోకుండా వినియోగదారులకు సత్వరమే సేవలందించాల్సిందిగా ఎంపీ రవిచంద్ర కోరారు. వృధాలు, వ్యర్థాలను పూర్తిగా అరికట్టాల్సిందిగా,అగ్ని ప్రమాదాలు సంభవించకుండా పకడ్బంధీగా ప్రణాళికలు అవసరమని అధికారులకు ఎంపీ రవిచంద్ర పలు సూచనలు చేశారు. సలహాలిచ్చారు. సమావేశంలో స్థాయీ సంఘం సభ్యులతో పాటు పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు, చమురు సంస్థల అధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇన్నర్ వీల్ క్లబ్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలలో పాల్గొన్న వరంగల్ కూడా చైర్ పర్సన్ గుండు సుధారాణి



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ స్వర్ణోత్సవాలు జరుపు కుంటున్న ఇన్నర్ వీల్ క్లబ్ సోదరీమణులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ చైర్ పర్సన్, మాజీ రాజ్యసభ సభ్యురాలు, జి డబ్ల్యూ ఎం సి మాజీ మేయర్ గుండు సుధారాణి అన్నారు.శనివారం రోజున వరంగల్ బ్యాంక్ కాలనీ లోని ఇన్నర్ వీల్ క్లబ్ లో నిర్వహించిన గోల్డెన్ జూబ్లీ స్వర్ణోత్సవాలు ఉత్స వాలలో గుండు సుధారాణి పాల్గొని ప్రసంగిం చినారు.ఈ సందర్భంగా గుండు సుధారాణి మాట్లాడుతూ ఇన్నర్ వీల్ క్లబ్ తో నాకు ఏనలేని అనుబంధం ఉన్నదని గతంలో నేను కూడా అధ్యక్షురాలిగా పనిచేశానని అన్నారు. ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలిగా చేసిన తర్వాతనే తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ గా, మున్సిపల్ కార్పొరేషన్లో ఫ్లోర్ లీడర్ గా, రాజ్యసభ సభ్యురాలుగా, రాష్ట్ర మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్ పర్సన్ గా, నగర మేయర్ గా చేశానని ప్రస్తుతం కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (ఖఖణూూ) చైర్పర్సన్ గా చేస్తున్నానని తెలిపారు. ఈ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలలో ఇన్నర్ వీల్ క్లబ్ ్రాణజ లు సుమతి నాయుడు, డాక్టర్ కస్తూరి ప్రమీల, ఫౌండర్ మెంబర్ నేరెళ్ల శోభ, ప్రెసిడెంట్ రేణుక, సెక్రటరీ రవళి, ఫస్ట్ ప్రెసిడెంట్లు సునీత, సుజాత, లక్ష్మి తో పాటు క్లబ్ ప్రతినిధులు, సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రైతు సంఘం 36వ అఖిలభారత కిసాన్ మహాసభలను జయప్రదం చేయండి

ఈ నెల 15న లక్షలాదిమంది మంది రైతులతో నల్గొండలో జరిగే మహా ప్రదర్శనలో పాల్గొనండి

సిఐటియు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ పిలుపు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: నల్గొండ జిల్లాలో జరిగే 36వ అఖిల భారత కిసాన్ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రైతులు,కార్మి కులకు పిలుపునిచ్చారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్ ఇండియా కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలు తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండలో జరుగుతున్నా యని తెలిపారు.మొదటి రోజు అనగా ఆదివారం నల్లగొండ పట్టణంలో లక్ష మందితో భారీ బహిరంగ సభ ఉం టుందని ఈ బహిరంగ సభకు ధరూరు మండలంలోని రైతులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. గత 12 సంవత్సరాల కాలంలో దేశంలో వ్యవసాయ రంగంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న నిర్లక్ష్య విధానాల వల్ల వ్యవసాయ రంగం పూర్తిగా ప్రైవేటీకరణ అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో 70 శాతానికి పైగా వ్యవసాయ రంగంపై ఆధారపడిన జనాభాను కాదని, దేశంలోని బడా కార్పొరేట్ శక్తులకు వ్యవసాయ రంగాన్ని చెప్పే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మొదటిరోజు బహిరంగ సభ మిగతా మూడు రోజులపాటు ప్రతివిధ సభ ఉంటుందని ఈ సభలో దేశంలో వ్యవసాయ రంగం వ్యవసాయ రంగంపై ప్రభుత్వాల విధానాలు, రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లు, ప్రత్యామ్నాయ విధానాలపై సమగ్ర చర్చ ఉంటుందని తెలిపారు. మహాసభలలో భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకొని పోరాటాలకు రూపకల్పన చేస్తామన్నారు.

శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న

సీనియర్ సిటిజన్స్ కమిషన్ చీఫ్ కమిషనర్ జస్టిస్ తిరుమలాదేవి, ప్రముఖ అంతర్జాతీయ ఈ.ఎన్.టి వైద్యులు డాక్టర్ ద్వారకానాథ్ రెడ్డి, డాక్టర్ పి సాంబశివరావు.





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని ఈ రోజు ఉదయం సీనియర్ సిటిజన్స్ కమీషన్ చీఫ్ కమీషనర్ జస్టిస్ తిరుమలాదేవి సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన తిరుమలాదేవి కి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ మహామంపడపంలో అర్చకులు, వేదపండితులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు.అనంతరం దేవాలయమును పద్మశ్రీ అవార్డు గ్రహీత, అంతర్జాతీయ ఈ.ఎన్.టి వైద్యులు డా॥ మోహన్ కామేశ్వరన్ సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. వారి వెంట ఈ.ఎన్.టి సర్జన్ డా॥ ద్వారకానాథ్ రెడ్డి, డా॥ పి. సాంబశివరావు తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కమటం వేణుగోపాల్ తదితరులున్నారు.

59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభిస్తున్న

వరంగల్ జిల్లా జాయింట్ కలెక్టర్ వై వి గణేష్ , వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ .



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ వరంగల్ కార్యాలయంలో ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ శ్రీ వైవీ గణేష్ కు సమాచారం అందించారు సీఎం హాజరయ్యారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ అధ్యక్షత వహించారు మండల ఎడ్యుకేషన్ అధికారి శ్రీ శ్రీవెంకటేశ్వరావు అతిధిగా పాల్గొ న్నారు. వ్యాఖ్యాతగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు టాయ్యాల శ్రీధరచార్యులు ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ మీసాల ప్రకాష్ గారు మాట్లాడుతూ తన హయాంలో జిల్లా గ్రంథాలయ సంస్థ వరంగల్ లోని అన్ని గ్రంథాలయాలను అభివృద్ధి చేస్తారని సొంత భవనాలు లేని గ్రంథాలయాలకు నూతన భవనాల కట్టించుటకు చర్యలు తీసుకుంటానని తెలిపారు.విద్యార్థినీ విద్యార్థులు పటనాశక్తి ని పెంపొందించడం గ్రంథాలయాలు ఉపయోగిం చుకోవాలని విద్యార్థి విద్యార్థులను కోరారు. అడిషనల్ కలెక్టర్ శ్రీ వైవి గణేష్ మాట్లాడుతూ తన చిన్నతనంలో తాను గ్రంథాలయంలో చదివి తన వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకున్నారని, గ్రంథాల యాలను పూర్తిగా వినియోగించుకున్నానని పిల్లలకు తెలుపుతూ మీరు కూడా గ్రంథాలయాలు వినియోగించుకోవాలని కోరారు. పర్యావరణం అంటే తనకు ఎంతో ప్రేమని తెలుపుతూ తన చెట్లు నాటే కార్యక్రమాలను చేపడుతున్నారని విద్యార్థిని,విద్యార్థులు కూడా పర్యావరణం కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ చెట్లు నాటాలని అందరినీ కోరారు.కార్యదర్శి బుగ్గారెడ్డి గారు ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ వరంగల్ యొక్క అభివృద్ధిని తీసుకునే కార్యక్రమాలను వివరిస్తూ పాఠశాల విద్యార్థుల విద్యార్థులు గ్రంథాలయంలో విరివిరిగా వినియోగించుకో వాలని కోరారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ సిబ్బంది శ్రీ చిన్న బాబు, అమీనా లక్ష్మీనారాయణ, అశోక్, రాజమౌళి, అరుణ, రజిత,లలిత, ప్రత్యూష,లక్ష్మి మొదలగు వారు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్య పాత్ర పోషించిన ఉద్యమకారులకు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడానికి ఉద్యమించిన ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని అట్టి ఆందోళన కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని వరంగల్ ఉమ్మడి జిల్లాల ఉద్యమకారు ల సంఘం కన్వీనర్ మరుపల్ల రవి ప్రభుత్వాన్ని హెచ్చరించినారు శనివారం రోజున ఉర్సులో ప్రభుత్వం ప్రకటించిన హామీలతో కూడిన వినతిపత్రంలను వరంగల్ మహా నగర పాలక సంస్థ పారిశుద్ధ ట్రాక్టర్ కు అందజేసినారు మరుపల్ల రవి మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఉద్యమకారులకు హామీలు ఇచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఇంతవరకు ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు అన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా అర్హులైన ఉద్యమకారు లకు ప్రతి ఒక్కరికి 250 గజముల ఇంటి స్థలము ప్రతినెల 25 వేల రూపాయల పెన్షన్లు వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు వరంగల్ ఉమ్మడి జిల్లా ఉద్యమకార్ల సంఘం ఆధ్వర్యంలో అనేక సార్లు ప్రభుత్వ అధికారులకు ప్రజా ప్రతినిధులకు ముఖ్యమంత్రి కార్యాలయమునకు ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులు వినతి పత్రం ఇచ్చిన దరఖాస్తు వినతిపత్రంలను అమలు పరచక బుట్ట దాఖలు చేసినందుకు నిరసనగా వరంగల్ ఉమ్మడి జిల్లా ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో రాసిన కాగితాలను చెత్తాచెదారం తీసుకెళ్లే పారిశుద్ధ్య ట్రాక్టర్ సిబ్బందికి అందజేసినారు 3 కార్యక్రమ ంలో ఉద్యమకారులు మేకల ఎల్లయ్య, నాగవెల్లి సాంబయ్య, అంకం దేవానంద్, మాడిశెట్టి రాజకుమార్, ముసినిపల్లి జమున, కొడి పాక రమాదేవి, చిదురాల సుజాత, సోమ ఉపేంద్ర, కొండపాక లక్ష్మి లు ఉన్నారు.

స్వగ్రామానికి రానున్న మాజీ మావోయిస్టు దంపతులు



నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్: మాజీ మావోయిస్టు వికాస్ నాగ్పురే అలియాస్ అనంత్, వినోద్, రాధాస్వామి తన జీవిత భాగస్వామి రానోతో కలిసి నేడు తన స్వగ్రామం జగిత్యాల జిల్లా కోరుట్లకు రానున్నారు. గత సంవత్సరం నవంబర్ నెలలో మహారాష్ట్ర గోండియా పోలీసుల ముందు 11 మంది సహచరులతో కలిసి వికాస్ లొంగిపోయారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్ యం.యం.సి ప్రత్యేక ప్రాంతీయ కమిటీ ప్రతినిధిగా బాధ్యతలు నిర్వహించిన వికాస్ తలపై లొంగిపోయేనటికి 25 లక్షల రూపాయల రివార్డు ఉండగా మిగిలిన వారి పై 64 లక్షల రివార్డు ప్రభుత్వం ప్రకటించింది. వికాస్ లొంగిపోవడం వల్ల రెండు దశాబ్దాల క్రితం జరిగిన ఖైర్లాంజి మారణకాండ, ఎనిమిది ఏళ్ల క్రితం జరిగిన భీమా కోరేగావ్ హింసాకాండ వంటి కేసులలో మావోయిస్టుల ప్రమేయం చుట్టూ ఉన్న రహస్యం వెలుగులోకి వస్తుందని పోలీస్ అధికారులు పేర్కొన్నారు. మహారాష్ట్ర విదర్భ ప్రాంతంలో గట్టి పట్టున్న వ్యక్తిగా ఉన్నత చదువులు చదివిన విద్యావంతుడిగా వికాస్ కు పేరుంది. యం.యం .సి కమిటీ సభ్యురాలుగా బాధ్యతలు నిర్వహించిన వికాస్ జీవిత భాగస్వామి రానోదీ ఆదివాసి సామాజిక వర్గం గాడ్చిరోలి జిల్లా ఏటపల్లి నివాసి. గత ఏడాది లొంగిపోయిన మాజీ మావోయిస్టు పొలిట్ బ్యూరో సభ్యులు మల్లోజుల వేణుగోపాల్ రావు, పుల్లూరి ప్రసాద్ లొంగిపోవడాన్ని మీడియా వేదికగా వికాస్ స్వాగతించారు.

ఘనంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ముప్ప సత్యనారాయణ జన్మదిన వేడుకలు..

శుభాకాంక్షలు తెలిపిన డి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ ..





శేరిలింగంపల్లి నీలగిరి వార్త..
కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మొవ్వ సత్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ , ప్రసాద్ ఫౌండేషన్ డైరెక్టర్ మరియు చీఫ్ కోఆర్డినేటర్ చింతల లీలా ప్రసాద్ వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ కి పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో సత్కరించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ టీమ్ సభ్యులు మరియు స్థానిక నాయకులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ప్రసాద్, ప్రశాంత్, రాము, బెజవాడ రామ్మోహన్రావు, ఎం ఆర్ కె చౌదరి, దోప్పలపూడి వినోద్ చౌదరి, శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, వరుణ్, వీరేంద్ర, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), మూర్తి,పవన్, అభిజిత్, రాము, యశ్వంత్, నాని పాల్గొని మొవ్వ సత్యనారాయణ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.

బాలల దినోత్సవం సందర్భంగా వేములపల్లిలో ప్రత్యేక గ్రామసభ



నీలగిరివార్త /నవంబర్ 14/ నల్గొండ జిల్లా ప్రతినిధి: శంకర్ వేములపల్లి మండల కేంద్రంలో, వేములపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ పుట్టల సందీప్ కుమార్ ఆధ్వర్యంలో, బాలల దినోత్సవం సందర్భంగా, ప్రత్యేక గ్రామసభ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పుట్టల సందీప్ కుమార్ మాట్లా డుతూ, గ్రామంలోని ఉన్నటువంటి పాఠశాలలో, మౌలిక సదుపాయాలు వసతుల విషయంలో, గ్రామపంచాయతీ నిధుల ద్వారా, అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో, జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రమేష్ సార్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుజాత, అర్జునవాడ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, పిట్టల మాధవి, వెంకన్న, వార్డు సభ్యులు నవీద్, పంచాయతీ కార్యదర్శి పాజూరి శ్రీకాంత్, విద్యార్థులు, గ్రామ ప్రజలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

42వ డివిజన్ రంగసాయిపేట లో

ఘనంగా భారతదేశ మొదటి ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన వేడుకలు.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
భారతదేశ మొట్టమొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి (జాతీయ బాలల దినోత్సవం) సందర్భంగా శనివారం రోజున 42 వడివిజన్ రంగశాయిపేట (బొడ్రాయి సెంటర్) లోని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ విగ్రహానికి మాజీ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, డివిజన్ అధ్యక్షులు ఎలుగు సాంబేశం గార్లు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో రామాలయం డైరెక్టర్లు ఆవునూరి కుమార్, విలాసాగరం శ్రీనివాస్, నాగమయ్య గుడి డైరెక్టర్ శంకేసి అనిల్ కుమార్, మేరవాడ శివాలయం డైరెక్టర్ పాలకుర్తి సుమన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జినుక రమేష్, సయ్యద్ బషీర్, మునుకుంట్ల చంద్రమౌళి, ఆవునూరి రవి, రావుల హరీష్ లతోపాటు రజక సంఘం నాయకులు మునుకుంట్ల రాములు తదితరులు పాల్గొన్నారు

అరవింద పబ్లిక్ స్కూల్ లో ఘనంగా స్వయం పరిపాలనా దినోత్సవం



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
బాలల దినోత్సవం (భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం) సందర్భంగా నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో గల అరవింద పబ్లిక్ స్కూల్ లో విద్యార్థులు బాలల దినోత్సవ వేడుకలతో పాటు స్వయం పరిపాలనా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. సుమారు 20 మంది విద్యార్థులు ప్రిన్సిపాల్ గా, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, పిఈటి లుగా అందమైన వేషధారణలతో వచ్చి ఉత్సాహంగా వారి వారి విధులను చక్కగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులందరూ బెలూన్లను ఎగురవేసి బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ పంచకం నర్సయ్య మాట్లాడుతూ ఈ స్వయం పరిపాలన దినోత్సవం ద్వారా మీరు ఉపాధ్యాయుల స్థానంలో నిలబడి పాఠాలు బోధించడం, ప్రిన్సిపాల్ బాధ్యతలు నిర్వహించడం, పాఠశాల కార్యక్రమాలను నడిపించడం వంటి బాధ్యతలను నిర్వహించారు. ఇది కేవలం ఒకరోజు సరదా కార్యక్రమం మాత్రమే కాదు, ఇది మీలో నాయకత్వ లక్షణాలను, ఆత్మవిశ్వాసాన్ని, బాధ్యతాయుతమైన ప్రవర్తనను పెంపొందించే గొప్ప అవకాశమని తెలిపారు. ఒక ఉపాధ్యాయుడు తరగతి గదిలో పాఠం చెప్పడం వెనుక ఎంతో శ్రమ, ఓర్పు, బాధ్యత ఉంటాయి. కాబట్టి ఉపాధ్యాయుల కష్టాన్ని, వారి విలువను మీరు అర్థం చేసుకుని క్రమశిక్షణతో వ్యవహరించి మంచి వ్యక్తిత్వం కలిగిన పౌరులుగా ఎదగాలని అన్నారు. మీలో దాగి ఉన్న ప్రతిభను బయటకు తీసుకురావడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయో గపడతాయి. మీ అందరి జీవితాలు జ్ఞానం, ఆనందం, విజయాలతో నిండాలని ఆశిస్తూ అందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

హైదరాబాద్ పోలీస్ కమిషనర్ విసీ సజ్జనర్ అకస్మిక బదలీ సరి కాదు

వెంటనే ఆపి వెయ్యాలి గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ గా 14 నెలలకే బదిలీ చేయడం ప్రభుత్వం సరైన నిర్ణయం కాదని రాజనాల డిమాండ్ చేశారు 1996లో కడప పులివెందులలో ఫ్యాక్షనిస్టులను ఎదుర్కోవడంలో తనదైన శైలిలో ముద్రవేశారు జనగామలో ఐఏఎస్ఐ తీవ్రవాది వికారుద్దీన్ ఎన్కౌంటర్లో కీలకపాత్ర పోషించి మెదక్ ఫారెస్ట్ కర్ర స్మగ్లర్లు అంతం చేసి మంచి పేరున్న వి సి సజ్జనర్ 2007లో కాశిబుగ్గ ఒక బాలిక మర్డర్ అయినప్పుడు ఆ క్రిమినల్ నీ చేదించడంలో విజయం సాధించాడు 2008 వరంగల్ ఎస్పీగా ఉన్నప్పుడు కిడ్స్ కాలేజ్ చెందిన స్వప్న, ప్రశాంతి, యాసిడ్ దాడి కేసులో నిందితులను శ్రీనివాస్ సంజయ్ హరికృష్ణ లను శిక్షించి ప్రజలకు ఆడపిల్లలకు ధైర్యాన్ని కల్పించాడు ఆ ఎన్కౌంటర్ తో పోకిరిలు భయంతో ఇండ్లకే పరిమితమయ్యారు ఎన్నో సమస్యలను తన ఒంటివేలుతో పరిష్కరించిన విశ్వనాథ్ చిన్నప్ప సజ్జనార ని వరంగల్ ప్రజలు మరువలేరు గంజాయి, దొంగతనం, డ్రగ్స్ ,నక్సలైట్లను, ఎదుర్కొన్న వ్యక్తిగా ప్రజల్లో మంచి పేరు ఉన్న వ్యక్తిగా గుర్తింపు పొందారు ఆర్టీసీ ఎండిగా ఆర్టీసీ కార్మికులకు సరియైన న్యాయం చేసి ఆర్టీసీకి మంచి లాభాల్లో వచ్చే విధంగా కృషి చేసిన వ్యక్తి హైదరాబాద్ సిపిగా మహిళా రక్షణ చిన్న పిల్లల రక్షణ మరో జన్మ అనే కార్యక్రమాలు చనిపోయిన వారి అవయవాలను దానం చేయాలి అనే కార్యక్రమాన్ని చేపట్టిన వ్యక్తి ఆన్లైన్లో ,మోసాలు ,జాబు పేర్లతో మోసాలు, అధిక వడ్డీ మోసాలు ఎప్పటికప్పుడు ఎండబెట్ట నా వ్యక్తి హైదరాబాదులో ఆటో డ్రైవర్లకు వన్ మినిట్ ట్రాఫిక్ కార్యక్రమంతో ట్రాఫిక్ నియంత్రణ చేసిన వ్యక్తి హైదరాబాద్లో గణపతి నిమర్జనం శోభయాత్ర లాంటి ఎన్నో కార్యక్రమాలకు లాండ్ ఆర్డర్ తో ఎన్నో సభలను ఆటంకం లేకుండా ట్రాఫిక్ అంతరాయం లేకుండా తనదైన శైలిలో సత్తా చూపిన వ్యక్తిగా విసి సర్జనార్ అటువంటి వ్యక్తిని



అకస్మాత్తుగా బదిలీ సరైనది కాదని గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి డిమాండ్ చేశారు

అయ్యప్ప మాలధారణ చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

అయ్యప్ప నామస్మరణతో చండూరులో ఆధ్యాత్మిక సందడి

నూతన ఆలయంలో విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠకు ఏర్పాట్లు పూర్తి

నేటి నుంచి మూడు రోజులపాటు మహోత్సవాలు

ఎమ్మెల్యేతోపాటు 100 మందికి పైగా భక్తులు దీక్ష స్వీకరణ





చండూరు, నీలగిరి వార్తా ప్రతినిధి, నవంబర్ 14: అయ్యప్ప స్వామి నామస్మరణతో నల్లగొండ జిల్లా చండూరు పట్టణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. పట్టణంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన, ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ నెల 14, 15, 16 తేదీల్లో మూడు రోజులపాటు ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుద్దీపాలు, పుష్పాలంకరణలతో అందంగా ముస్తాబు చేశారు. భక్తుల రాకను దృష్టిలో ఉంచుకుని ఆలయ నిర్వాహకులు అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు.
?మహోత్సవాల్లో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గణపతి పూజతో ప్రారంభించి మండప పూజలు, హోమాలు, ప్రదోష పూజలు, మంగళహారతి, మంత్రపుష్పం తదితర కార్యక్రమాలను వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి భజనలు, నామస్మరణతో ఆలయ పరిసరాలు భక్తిమయంగా మారాయి.

ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి మాలధారణ
ఆలయ ప్రతిష్ఠాపన మహోత్సవాల సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అయ్యప్ప మాలధారణ చేశారు. గురుస్వాముల సమక్షంలో సంప్రదాయబద్ధంగా దీక్ష స్వీకరించారు. ఎమ్మెల్యేతో పాటు ఆయన అనుచరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిపి 100 మందికి పైగా అయ్యప్ప మాలలు ధరించారు. ఒకేసారి పెద్ద సంఖ్యలో భక్తులు దీక్ష స్వీకరించడంతో ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే...
మాలధారణ అనంతరం ఎమ్మెల్యే నూతన అయ్యప్ప స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రతిష్ఠాపన మహోత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. ఆలయ నిర్వాహకులను అడిగి పూజా కార్యక్రమాలు, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం స్వామివారి విగ్రహాల ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.
?మూడు రోజులపాటు జరిగే మహోత్సవాల్లో విగ్రహ ప్రతిష్ఠాపన, ధ్వజస్తంభ ప్రతిష్ఠతోపాటు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు చండూరు పట్టణంతోపాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరానున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, ఆలయ నిర్వహణ కమిటీ అధ్యక్షుడు కోడి శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గురుస్వాములు, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి నేతలఅర్ధరాత్రి అరెస్టుకు తీవ్ర నిరసన



శేరిలింగంపల్లి నీలగిరి వార్త .. భారత్ సమ్మిట్ పేరుతో తెలంగాణకు రాహుల్ గాంధీ విచ్చేస్తున్న నేపథ్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో బి జె వై ఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.14-11-2026న ఉదయం 10:30 గంటలకు హైటెక్స్ సిటీ వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న బి జె వై ఎం నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం అదే రోజు అర్ధరాత్రి 12:30 గంటల సమయంలో కూడా నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాం.ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి ఉంది. శాంతియుతంగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్న నాయకులు, కార్యకర్తలను అర్ధరాత్రి సమయంలో అరెస్టు చేయడం బాధాకరం.పోలీసులు చట్ట ప్రకారం విధులు నిర్వహిస్తున్నారా? లేక కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పోలీసు వ్యవస్థ రాజకీయ ఒత్తిళ్లకు అతీతంగా నిష్పక్షపాతంగా వ్యవహరించాలి.ప్రజాస్వామ్య హక్కులను గౌరవిస్తూ, నిరసన తెలిపే హక్కును కాపాడాలని పోలీసు అధికారులను కోరుతున్నాం.ప్రజాస్వామ్య హక్కుల కోసం మా పోరాటం నిరంతరం కొనసాగుతుంది అని బిజెపి శ్రేణులు తెలిపారు.

గిగ్ వర్కర్స్ సంక్షేమం కోసం
మియాపూర్ నుంచి శిల్పకళా వేదికకు భారీ ర్యాలీ..



శేరిలింగంపల్లి నీలగిరి వార్త..గిగ్ వర్కర్స్ సంక్షేమం, భద్రత, ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా చేపట్టిన కార్యక్రమానికి మద్దతుగా మియాపూర్ నుంచి భారీ సంఖ్యలో గిగ్ వర్కర్స్ సోదరులతో కలిసి యువజన కాంగ్రెస్ నాయకుడు మన్నె నరేందర్ ముదిరాజ్ శిల్పకళా వేదికకు ర్యాలీగా బయలుదేరారు.గిగ్ వర్కర్స్ ఎదు ర్కొంటున్న సమస్యలను గుర్తించి, వారి జీవన భద్రత, ఆరోగ్య పరిరక్షణ, ప్రమాద బీమా, జీవిత బీమా వంటి కీలక అంశాలపై రాహుల్ గాంధీ ప్రత్యేకంగా దృష్టి సారించడం కార్మిక సంక్షేమం పట్ల ఆయన చొరవను తెలియజేస్తోంది.రోజంతా రోడ్లపైనే శ్రమిస్తూ ప్రజలకు సేవలందించే ప్రతి గిగ్ వర్కర్‌కు సామాజిక భద్రత, గౌరవప్రదమైన జీవనం, మెరుగైన భవిష్యత్తు కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమంలో భాగస్వాముల మయ్యాం.గిగ్ వర్కర్స్ సంక్షేమమే లక్ష్యం... ప్రతి కార్మికుడి భద్రతే మా బాధ్యత అని మన్నె నరేందర్ ముదిరాజ్ రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ తెలిపారు.

సామాన్య రైతు బిడ్డ.. అసాధారణ విజయ ప్రస్థానం!

హైకోర్టు న్యాయవాదిగా గొడ్డేటి ప్రభాకర్‌కు గుర్తింపు

శేరిగూడెం ఖ్యాతిని చాటిన యువ న్యాయవాది.. గ్రామంలో వెల్లువెత్తిన అభినందనలు

గట్టుప్పల్ నీలగిరి వార్తా ప్రతినిధి,, నవంబర్ 13:కన్నవారి కష్టం.. కళ్లలో ఉన్నత ఆశయం.. గుండెల నిండా పట్టుదల.. ఇవే విజయానికి సోపానాలుగా మార్చుకుని ఓ సామాన్య రైతు కుటుంబం నుంచి అసాధారణ విజయాన్ని అందుకున్నారు గొడ్డేటి ప్రభాకర్. వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న కుటుంబంలో జన్మించి, విద్యను ఆయుధంగా చేసుకుని అంచెలంచెలుగా ఎదిగిన ఆయన హైదరాబాద్ హైకోర్టు న్యాయవాదిగా పట్టా పొందడం విశేషం. ఈ ఘనతతో నల్గొండ జిల్లా గట్టుప్పల్ మండలం శేరిగూడెం గ్రామం మరోసారి ప్రత్యేక గుర్తింపు పొందింది.

గ్రామీణ నేపథ్యం.. రైతు కుటుంబ పరిస్థితులు..
ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ లక్ష్యాన్ని వీడకుండా ముందుకు సాగిన ప్రభాకర్ తన కృషితో న్యాయవాద వృత్తిలోకి అడుగుపెట్టారు. గొడ్డేటి ముసలయ్య, లక్ష్మమ్మ దంపతులకు జన్మించిన ఆయన ఉన్నత స్థాయికి చేరుకోవడం కుటుంబ సభ్యులకే కాకుండా స్వగ్రామ ప్రజలందరికీ గర్వకారణంగా నిలిచింది. సాధించాలనే సంకల్పం ఉంటే గ్రామీణ ప్రాంతాల్లో పుట్టినా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తన ప్రయాణం ద్వారా నిరూపించారు.

పేదలకు న్యాయం అందించడమే లక్ష్యం
హైకోర్టు న్యాయవాదిగా పట్టా పొందిన సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ.. న్యాయవాద వృత్తిని ప్రజాసేవకు వేదికగా మలుచుకుంటానని తెలిపారు. ముఖ్యంగా పేదలు, ఆర్థికంగా వెనుకబడిన వారికి న్యాయం అందించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. న్యాయం కోసం ఎదురుచూసే బాధితులకు అండగా నిలుస్తూ, న్యాయపరమైన సహకారం అందిస్తానని స్పష్టం చేశారు.

గ్రామానికి గర్వకారణం
ఒక సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి హైదరాబాద్ హైకోర్టు న్యాయవాదిగా



ఎదగడం యువతకు స్ఫూర్తిదాయకమని గ్రామస్తులు పేర్కొన్నారు. ప్రభాకర్ సాధించిన విజయం మరెందరో గ్రామీణ యువతలో కొత్త ఆశలు నింపుతుందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తులు పూలబొకేలు అందించి ఘనంగా సత్కరించారు. ఆయన భవిష్యత్తులో న్యాయవాద రంగంలో మరిన్ని విజయాలు సాధించి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. అభినందించిన వారిలో గొడ్డేటి యాదగిరి, మల్లేష్, రమేష్ తదితరులు ఉన్నారు.

వనస్థలిపురంలో 'హే క్రాఫుల్స్'ఘనంగా ప్రారంభం

ప్రారంభించిన ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

వనస్థలిపురం నీలగిరి వార్త (నవంబర్ 14) :
ఆహార ప్రియులకు సరికొత్త డెజర్ట్ రుచులను అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన 'హే క్రాఫుల్స్' నూతన అవుట్‌లెట్ శనివారం ఘనంగా ప్రారంభమైంది. యువ పారిశ్రామికవేత్తలు గంగ విరాజ్, శాలిని, సాయికిరణ్ ఫౌండర్లు మరియు ఓనర్లుగా నెలకొల్పిన ఈ సంస్థను మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ... నేటి యువత ఉద్యోగాల కోసమే ఎదురుచూ డకుండా, వినూత్న ఆలోచనలతో వ్యాపార రంగంలోకి అడుగుపెడుతూ ఇతరులకు ఉపాధి కల్పించడం అభినందనీయమన్నారు. నాణ్యమైన, 100% ఎగ్‌లెస్ వంటకాలను అందుబాటులోకి తెచ్చిన ఫౌండర్లకు శుభాకాంక్షలు తెలిపారు. 'స్వీట్ థింగ్స్, హ్యాపియర్ పీపుల్' అనే నినాదంతో అన్ని వర్గాల ప్రజలకు నచ్చే విధంగా సరసమైన ధరల్లోనే రుచికరమైన వంటకాలను అందించడం విశేషమని కొనియాడారు. ఫౌండర్లు గంగ విరాజ్, శాలిని, సాయికిరణ్ మాట్లాడుతూ... తమ ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన ముఖ్య అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు. 100% ఎగ్‌లెస్ (శాఖాహార) క్రాఫుల్స్, వాఫుల్స్, మిల్క్‌షేక్స్‌తో పాటు వివిధ రకాల



ఎక్స్‌ట్రా టాపింగ్స్‌ను అత్యంత నాణ్యతతో అందిస్తున్నామని చెప్పారు. 'లవ్, ఈట్, రిపీట్' అనే ట్యాగ్‌లైన్‌కు తగ్గట్టుగా కస్టమర్లకు అత్యుత్తమ రుచి, సేవలను అందించడమే తమ ప్రధాన లక్ష్యమని వివరించారు.ఈ కార్యక్రమ ంలో స్థానిక ప్రముఖులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాసేవలో యువ నాయకుడి ప్రత్యేక ముద్ర..

యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో 8వ ఉచిత మెగా మెడికల్ క్యాంప్ విజయవంతం..
300 మందికి పైగా ప్రజలకు ఉచిత వైద్య సేవలు.. ఉదయ్ కిరణ్ సేవా నిరతిని అభినందించిన జగదీశ్వర్ గౌడ్..

మియాపూర్ నీలగిరి వార్త ..
ప్రజాసేవే లక్ష్యంగా, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, మమతా అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్ సహకారంతో, నివ్రితి హోమ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సౌజన్యంతో మియాపూర్--మక్తా మహబూబ్‌పేట్ డివిజన్ పరిధిలోని నివ్రితి హోమ్స్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన ఉచిత మెగా మెడికల్ క్యాంప్ విజయవంతమైంది. ఈ శిబిరం ద్వారా 300 మందికి పైగా ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు.పేద ప్రజలకు ఉచిత వైద్యం ఆరోగ్య పరిరక్షణే లక్ష్యం గా ఈ శిబిరంలో 300 మందికి పైగా ప్రజలు వివిధ ఆరోగ్య పరీక్షలు చేయించుకుని, నిపుణులైన వైద్యుల సలహాలు, అవసరమైన మందులు, ఆరోగ్య మార్గదర్శకాలను ఉచితంగా పొందారు. మమతా అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్ సహకారంతో ఉచిత రవాణా సౌకర్యాన్ని కూడా కల్పించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్య సేవలు పొందలేని కుటుంబాలకు అండగా నిలవడం, ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిలిచింది.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ, పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. యలమంచి ఉదయ్ కిరణ్ ప్రజల పట్ల అంకితభావంతో పనిచేస్తున్న యువ నాయకుడని, ఆయన చేపడుతున్న సేవా కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ప్రజల సంక్షేమం కోసం ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ, భవిష్యత్తులోనూ తన సహకారం ఉంటుందని తెలిపారు.యలమంచి ఉదయ్ కిరణ్ మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటూ, కార్యకర్తల సమన్వయం, ప్రజా సమావేశాలు, సభ్యత్వ కార్యక్రమాలు, ఎన్నికల ప్రచారం, ఓటరు అవగాహన కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతున్నారు. మియాపూర్, మక్తా మహబూబ్‌పేట్, మయూరి నగర్ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు, ట్రాఫిక్ వంటి స్థానిక సమస్యలను ప్రజల నుంచి తెలుసుకుని, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, పరిష్కారం కోసం సమన్వయం చేయడంపై దృష్టి సారిస్తున్నారు.

విద్య, యువత, సామాజిక సంక్షేమానికి ప్రాధాన్యం
ఉన్నత విద్యావంతుడైన యలమంచి ఉదయ్ కిరణ్ విద్యను సామాజిక అభివృద్ధికి పునాదిగా భావిస్తూ, పేద విద్యార్థులకు పుస్తకాలు, నోట్‌బుక్స్, జ్యామితీ పెట్టెలు, ఇతర విద్యా సామగ్రి పంపిణీతో పాటు అర్హులైన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు క్రీడా పోటీలు, క్రీడా సామగ్రి పంపిణీ వంటి కార్యక్రమాలకు



ప్రాధాన్యం ఇస్తున్నారు.యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత వైద్య, కంటి పరీక్షల శిబిరాలు, వేసవి చలివేంద్రాలు, వృద్ధులకు పండ్ల పంపిణీ, అనాథాశ్రమాల్లో అన్నదానం, దివ్యాంగులకు సహాయం, పేద కుటుంబాలకు తోడ్పాటు, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పారిశుధ్య కార్మికులకు ఆహార పంపిణీ, మట్టి వినాయక విగ్రహాల ప్రోత్సాహం వంటి కార్యక్రమాల ద్వారా కూడా సామాజిక బాధ్యతను చాటుతున్నారు.డిజిటల్ వేదికల్లో 65 కె ఇన్ఫ్లుయెన్సర్ ఫాలోవర్లతో ప్రత్యేక గుర్తింపు ప్రజా సమస్యలు, సేవా కార్యక్రమాలు, అభివృద్ధి అంశాలను డిజిటల్ వేదికల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యలమంచి ఉదయ్ కిరణ్ చురుకైన పాత్ర పోషిస్తున్నారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య సేవలు అందించేందుకు సహకరిస్తున్న మమతా హాస్పిటల్ యాజమాన్యానికి యలమంచి ఉదయ్ కిరణ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గతంలో నిర్వహించిన వైద్య శిబిరాల ద్వారా పలువురు లబ్ధిదారులకు మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్సలు, కంటి ఆపరేషన్లు, ఎంఆర్ఐ స్కాన్లు, సీటీ స్కాన్లు తదితర వైద్య పరీక్షలు, చికిత్సలు ఉచితంగా అందించడంలో మమతా హాస్పిటల్ అందిస్తున్న సహకారంఅభినందనీయమనిపేర్కొన్నారు.సామాజిక సేవకు గుర్తింపులు సామాజిక సేవా రంగంలో చేసిన కృషికి గుర్తింపుగా యలమంచి ఉదయ్ కిరణ్ సేవా రత్న జాతీయ పురస్కారం, ప్రెస్ వింగ్స్ క్లబ్ బెస్ట్ అచీవ్‌మెంట్ అవార్డు, కమ్మ ఐకాన్ ట్రస్ట్ సేవా రత్న అవార్డుతో పాటు సామాజిక సేవకు సంబంధించిన గౌరవ డాక్టరేట్ అందుకున్నట్లు ఆయన అందించిన వివరాలుపేర్కొంటున్నాయి.దాతలకు, సహకరించిన సంస్థలకు ప్రత్యేక కృతజ్ఞతలుఈ మెగా మెడికల్ క్యాంప్ విజయవంతానికి సహకరించిన దాతలకు, మమతా అకాడమీ ఆఫ్ మెడికల్



సైన్సెస్ హాస్పిటల్ యాజమాన్యానికి యలమంచి ఉదయ్ కిరణ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన నివ్రితి హోమ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ పబ్బ వేణు గోపా గారు, జనరల్ సెక్రటరీ శ్రీ ప్రసూన్ చిలుకూరి, సుధాకర్ ఆత్మకూరి, శ్రీనివాస్ జాంపల్లి, సాయి గణేష్ మారిశెట్టి, రాఘవేంద్ర ఆకుల, నాగరాజు కొవ్వి, హేమంత్ రెడ్డి మాడ, అలేఖ్యరెడ్డి ,అనిల్,జగన్మోహన్ రావు,శేఖర్ అదేవిధంగా స్థానిక నాయకులు, వాలంటీర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అందరి సమిష్టి సహకారంతోనే ఈ సేవా కార్యక్రమం విజయవంతమైందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోశేరిలింగంపల్లి నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు నర్సింగ్ రావు, చంద్ర మౌళి,రావిపాటి వెంకటేశ్వర్లు,బాబ్జీ,శ్రీమతి సింధూర,నాగేశ్వర రావు,శ్రీకాంత్,శ్రీనివాసు,శరత్,మధు,రాధకృష్ణ,ప్రవీణ్,వంశీ,రత్నాచారి,సాయినిఖిల్,వినోద్,గిరి ,అనిల్,కామినేని వాసు, కార్తీక్,వలభనేని నరసింహరావు, ప్రకాష్, సత్య,శేషగిరిరావు ,శేఖర్,సుబ్బారావు,నరసింహారావు, శ్రీజిత్,రమేష్,గోపాల్, రాజేష్,వాసు, చాణుక్య,మహేష్,సుజాత,పద్మ, సత్యం,తదితర నాయకులు, కార్యకర్తలు, పలువురు కాలనీవాసులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఎవ్వరి గుర్తింపు కోసం మావోయిస్టుల పేరుతో ప్రచారం...

ఉద్యమ ఊపిరి అతడు..

మావోయిస్టుల పేరుతో వారికే లబ్ధి.



నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి : దేశ హోంమంత్రి అమిత్ అనిల్ చంద్ర షా 2026 మార్చి 31 నాటికి భారతదేశాన్ని నక్సల్స్ రహిత దేశంగా మారుస్తా మన్న స్పష్టమైన గడువు ముగిసిన విషయం తెలిసిందే. మార్చి 31 నాటికి కేంద్ర రాష్ట్ర బల గాలు నిఘా వ్యవస్థలు ఘనమైన పనితీరుకు వేలాదిమంది మావోయిస్టులు ఆయుధాలు విడిచి లొంగిపోవడం లేదా అరెస్ట్ కావడంతో ఇది తమ ఘన విజయంగా ప్రభుత్వం చెప్పుకుంది. మహా వృక్షం లాంటి మావోయిస్టు ఉద్యమ పార్టీని నేలకూల్చడం కోసం చిట్ట చివరి కొమ్మ మీద నుండి తల్లివేరు వరకు పోలీస్ నిఘా వ్యవస్థలు చేరుకుంటున్నాయి. ఆయుధాలు విడిచి అందరు లొంగిపోయి ఎనిమిది నెలలు గడిచిన అరణ్యంలో బలగాలు జరుపుతున్న సోదాలతో డంపులు, నగదు, ఆయుధాలు, పేలుడు సామాగ్రి, సరుకులు ఇతర వస్తువులు వంటివి లభిస్తున్నాయి. గడిచిన వారం రోజుల్లో మావోయిస్టుల పేరుతో జార్ఖండ్ ఇంటలిజెన్స్ సమాచారం అంటూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్ ఘడ్, రాష్ట్రాల పోలీసులు అప్రమత్తంగా ఉండాలని మావోయిస్టులు ఖూనీ క్రాంతి, దమన్ విరోధి, షహీద్ వారల పేరిట కార్యకలాపాలు జరుపుకునే అవకాశాలు ఉన్నట్లు హెచ్చరికలు జారీ చేసినట్లు కేవలం రెండు తెలుగు రాష్ట్రాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది. నిన్నటి వరకు మావోయిస్టు పార్టీ ఉద్యమానికి ఊపిరిగా ఉన్న మాజీ మావోయిస్టు ఒకరు మాట్లాడుతూ కేవలం కొందురు తమ మనుగడ కోసం మాత్రమే ఇలాంటి ప్రచారాలు చేయడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా సింగరేణి వంటి పారిశ్రామిక ప్రాంతాల్లో ఎన్నికల సమయంలో కావచ్చు అధికార పదవులు పంపిణీ సందర్భంలో సంక్షేమ పథకాలు సబ్సిడీలు, కాంట్రాక్టు పనులు పొందేందుకు కరపత్రాల ప్రచారంతో కోట్ల రూపాయల ఆస్తులు, అధికారం పొందిన వారు లేకపోలేదు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో విధులు నిర్వహించే ఉద్యోగులకు ప్రత్యేక నిధులు, ఆదాయం, ప్రత్యేక సదుపాయాలు, వసతులు ప్రభుత్వాలు అందిస్తున్నాయి. మావోయిస్టుల నిర్మూలన జరిగిన సందర్భంగా తమ ఆదాయం తగ్గుతుందని ప్రభుత్వ ఉద్యోగులు చర్చించడం గమనార్హం. కేంద్రంలో ఉన్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరించడం సహజంగా జరిగే తంతు. అలాంటి రాష్ట్ర ప్రభుత్వాల గెలుపు తమదే అంటూ కొందరు సో కాల్డ్ ఉద్యమకారులు, కొందురు ఉద్యమ వ్యాపారులు చెప్పుకుంటూ రాష్ట్రాల్లో ఎవ్వరు అధికారంలో ఉన్న తమ పనులు చక్కబెట్టుకోవడం కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమను తాము ప్రచారం చేసుకోవడం కొందరికి వెన్నతో పెట్టిన విద్యగా మారిందని ఓ అధికారి పేర్కొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో జరిగిన పొరపాట్లు తప్పులను మాట్లాడకుండా కేవలం కేంద్రం పై యుద్ధం అంటూ చిన్న గీత ముందు పెద్ద గీత గీసి నిరుద్యోగులను, పేదలను రెచ్చగొట్టడం గందరగోళాన్ని సృష్టించడం కోసం కొందరు మావోయిస్టుల పేరుతో ప్రచారం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

లారీ డ్రైవర్‌పై కేసు నమోదు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండల్ మాచాపూర్ గ్రామానికి చెందిన మాచబోయిన అనుసవ్వ భర్త పరమేశ్వర్ (35) నిన్న సాయంత్రం 7:15 గంటల సమయంలో మల్లయ్యపల్లి గేట్ సమీపంలో తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా, లారీ ఢీకొనడంతో తీవ్ర గాయాలై సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. ఈ ఘటనపై మృతుడి భార్య మాచబోయిన అనుసవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేయడం జరిగింది.

విజయాల బాటలో ఎన్‌టీపీసీ రామగుండం.. 49 ఏళ్ల ప్రస్థానం..

ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.. ఉద్యోగుల సమిష్టి సంబరాలు..

సంస్థ అభివృద్ధిలో ప్రతి ఉద్యోగి పాత్ర కీలకం: ఫైజ్ తయ్యబ్..





నిలగిరి వార్త : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : నవంబర్ 14: విద్యుత్ ఉత్పత్తి రంగంలో విశేష గుర్తింపు సాధిస్తూ విజయవంతంగా ముందుకు సాగుతున్న ఎన్‌టీపీసీ రామగుండం 49వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం అడ్మినిస్ట్రేటివ్ భవనం ఆవరణలో నిర్వహించిన వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి. సంస్థ ప్రస్థానం, విజయాలు, ఉద్యోగుల అంకితభావాన్ని గుర్తుచేసుకుంటూ వేడుకలను నిర్వహించారు.

జెండా ఆవిష్కరణ.. కేక్ కటింగ్‌తో సందడి

ఎన్‌టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ప్రాజెక్ట్ హెడ్ (ఆర్ అండ్ టీ) ఫైజ్ తయ్యబ్, డీఎంఎస్ అధ్యక్షురాలు తజీన్ జావేద్, తెలంగాణ సీఎజీఎం (ఓ అండ్ ఎం), పలువురు జనరల్ మేనేజర్లు వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా ఎన్‌టీపీసీ జెండాను ఆవిష్కరించి, సంస్థ గీతాన్ని ఆలపించారు. అనంతరం అతిథులకు స్వాగతం పలికి కేక్ కట్ చేశారు. బెలూన్లను గాలిలోకి వదిలి వేడుకలకు మరింత ఉత్సాహాన్ని తీసుకొచ్చారు.

సంస్థ విజయాలను కొనియాడిన ప్రతినిధులు

కార్యక్రమంలో ఎన్‌టీపీసీ కార్మిక సంఘం (బీఎంఎస్), ఎన్‌టీపీసీ మజ్దూర్ యూనియన్ (ఇంటక్), ఎన్‌టీపీసీ ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం, నియర్ ప్రతినిధులు ప్రసంగిస్తూ సంస్థకు శుభాకాంక్షలు తెలియజేశారు. కేంద్ర ఎన్‌బీసీ సభ్యుడు బాబర్ సలీం పాషా, తెలంగాణ సీఎజీఎం (ఓ అండ్ ఎం), రామగుండం జీఎం (ఓ అండ్ ఎం) సంస్థ సాధించిన ప్రగతిని, 49 ఏళ్ల విజయవంతమైన ప్రస్థానాన్ని వివరించారు.

ఉద్యోగుల అంకితభావమే సంస్థకు వెన్నెముక

సభను ఉద్దేశించి ఫైజ్ తయ్యబ్ మాట్లాడుతూ.. ఎన్‌టీపీసీ రామగుండం 49వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. సంస్థ అనేక సంవత్సరాలుగా సాధించిన విజయాలు, అభివృద్ధి మైలురాళ్లను వివరించారు. ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ విభాగంలో సాధించిన కీలక విజయాలు, సీఎస్ఆర్ కార్యక్రమాలు, ఎన్‌టీపీసీ రామగుండం, తెలంగాణకు లభించిన గుర్తింపులను ప్రస్తావించారు.

సంస్థ అభివృద్ధికి ఉద్యోగుల సమిష్టి కృషి, నిబద్ధత, అంకితభావం ప్రధాన బలమని పేర్కొన్నారు. ప్రతి ఉద్యోగి అందిస్తున్న సహకారం సంస్థను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తోందని కొనియాడారు.

సమిష్టి స్ఫూర్తితో మరిన్ని విజయాలకు సంకల్పం

ధన్యవాద కార్యక్రమంతో వేడుకలు ముగిశాయి. 49 ఏళ్ల విజయవంతమైన ప్రస్థానాన్ని స్మరించుకుంటూ నిర్వహించిన ఈ వేడుకలు ఎన్‌టీపీసీ రామగుండం ఉద్యోగుల్లో ఐక్యతను, సంస్థ పట్ల గర్వాన్ని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలనే సంకల్పాన్ని ప్రతిబింబించాయి.

కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి ముందు ధర్నా నిర్వహణ

మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ముందు శనివారం నాడు సుప్రీంకోర్టు జీవో ప్రకారం కనీస వేతనం రూ.26,000/- ఇవ్వాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్. ఏఐటీయూసీ అనుబంధ సంఘం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లాలో ఎల్లారెడ్డి కామారెడ్డి బాన్సువాడ డివిజన్ కేంద్రాల్లో కనీస వేతనము జీవో నెంబర్ 60 ప్రకారము ప్రభుత్వము పాటించకుండా కనీస వేతనాలు సుప్రీంకోర్టు జీవో ప్రకారం 26000 ఇవ్వాలని అదేవిధంగా జాతీయ పండుగ సెలవులు ఇవ్వాలని, పిఎఫ్ ఈఎస్ఐ ముందుగా అమలు చేయాలని పని భద్రత కల్పించాలని, గత మూడు నాలుగు సంవత్సరాలుగా కాంటాక్ట్ వ్యవస్థ కార్మికులకు కనీస వేతనాలు పెంచకపోవడం నిత్యవసర బియ్యం ఉప్పు పప్పు ఇతర నిత్యావసరాల ఇతర అనేక ధరలు పెరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వము కార్మికులను చిన్నచూపు చూస్తున్నారని కనీస వేతనము సుప్రీంకోర్టు జీవో ప్రకారం ఒక మనిషి బతకడానికి 26 వేల రూపాయలు ఇవ్వాలని మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఇప్పటికైనా పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచాలని పిఎఫ్ ఇఎస్ఐ ని అమలు చేయాలని యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు.

ప్రభుత్వ ఆసుపత్రి ముందు గంటపాటు ధర్నా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి.బాలరాజ్, జిల్లా కార్యదర్శి. ఎల్. దశరథ్, కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కే.శ్రీనివాస్, జిల్లా కోశాధికారి ఎండి రఫీక్. పాజియా దశరథ్ ప్రవీణ్ రమేష్ సునీత పాజియా భాస్కర్ దశరథ్ అజయ్ లక్ష్మి మమత లావణ్య ప్రవళిత వాసవి పద్మ జమున వెంకటలక్ష్మి పూజ లావణ్య లక్ష్మి శ్యామల రాములు రాజయ్య రమేష్ మమత రాజు సత్యం అర్జున్ హరీష్ అజయ్ వెంకటేష్ శ్రావణ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

‘భారత్ సమ్మిట్’ను వ్యతిరేకిస్తూ కరీంనగర్‌లో బీజేపీ భారీ నిరసన

పోలీసులు, కార్యకర్తల మధ్య పెనుగులాట..

బిజెపి శ్రేణుల అరెస్ట్

బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం

కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త

రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న ‘భారత్ సమ్మిట్’ను వ్యతిరేకిస్తూ కరీంనగర్ జిల్లా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శనివారం రోజున పట్టణంలోని తెలంగాణ చౌక్ లో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం నేతృత్వంలో పెద్ద ఎత్తున చేరుకున్న నాయకులు, కార్యకర్తలు నల్లజెండాలు ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఈ సమ్మిట్‌కు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హాజరుకావడాన్ని నిరసిస్తూ బీజేపీ శ్రేణులు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. దిష్టిబొమ్మలను అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించడంతో ఇరువర్గాల మధ్య తీవ్ర పెనుగులాట జరిగి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సుమారు గంటపాటు సాగిన ఈ ఆందోళనతో తెలంగాణ చౌక్ పరిసర ప్రాంతాల్లో నలువైపులా ట్రాఫిక్ పూర్తిగా స్తంభించింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశంతో పాటు సుమారు 50 మంది బీజేపీ నాయకులు, కార్యకర్తలను అదుపులోకి తీసుకొని పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నది ‘భారత్ సమ్మిట్’ కాదని, అది ‘దేశవ్యతిరేక సమ్మిట్’ అని ఆయన ఆరోపించారు.దేశ ప్రధానిని, దేశ అభివృద్ధిని అడ్డుకునే శక్తులకు, రాజ్యాంగబద్ధ సంస్థలను అగౌరవపరిచే వ్యక్తులకు హైదరాబాద్‌ను వేదికగా మార్చడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.అధికారంలోకి రావడానికి ఆరు గ్యారంటీలు, 420 హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని మండిపడ్డారు.

రాష్ట్రంలో ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిన కాంగ్రెస్ సర్కార్, ప్రజల దృష్టిని మరల్చడానికి ఇలాంటి సదస్సుల పేరిట రాజకీయ డ్రామాలు ఆడుతోందని, విద్రోహ శక్తులను ఏకం చేసేందుకు వస్తున్న రాహుల్ గాంధీ రాకను దేశభక్తులంతా వ్యతిరేకిస్తున్నారన్నారు.

ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి వై. సునీల్ రావు, జిల్లా మాజీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు మాడ వెంకట్ రెడ్డి, గుజ్జ శ్రీనివాస్ రావు, కనమళ్ళ గణపతి, ఉపాధ్యక్షులు దుర్శెట్టి సంపత్, ఎర్రబెల్లి సంపత్ రావు, గాజుల స్వప్న, రాష్ట్ర నాయకులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, కన్నబోయిన ఓదెలు, వాసాల రమేష్, జిల్లా కార్యదర్శులు గుంజెటి శివ, , కోల అశోక్, చెపూరి సత్యం, మీడియా కన్వీనర్ కటకం లోకేష్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు నిర్మల, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఆకుల రాజేందర్, బత్తులలక్ష్మీనారాయణ ,శ్రీనివాస్ నాయక్, సమీ పర్వేజ్ ,జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర , అలివేలు సమ్మిరెడ్డి , జాన పట్ల స్వామి, సుధాకర్ పటేల్ ఐటీ ఇంచార్జి అన్నాజీ వినీత్, కార్పొరేటర్లు భూపతి రవీందర్, మాసం గణేష్, పొన్నం మొండయ్య, జీవి రమణ , మహిళ నాయకురాలు విజయ, మామిడి చైతన్య , జోన్ అధ్యక్షులు అవుదుర్తి శ్రీనివాస్, జాడి బాల్ రెడ్డి, తణుకు సాయి, బండారి గాయత్రి, ఉప్పరపల్లి శ్రీనివాస్ , ఈసంపల్లి మహేష్ లతోపాటు వివిధ మండలాల అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



వైద్యనాథ ముక్తి క్షేత్రంలో స్థిర ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: వైద్యనాథ ముక్తి క్షేత్రం శనేశ్వర సిద్ధ క్షేత్రం కామారెడ్డిలో స్థిర ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం సందర్భంగా మొదటి రోజు పుణ్యావచనం అగ్ని ప్రతిష్ట హనుమాన్ చాలీసా పారాయణం లక్ష బిల్వార్చన విగ్రహాల జలాధివాసం వివిధ కార్యక్రమాలు అత్యంత వైభవంగా వేలాదిమంది భక్తుల ఆధ్వర్యంలో గురువర్యులు గంగవరం అంజనేయ శర్మ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు అరవింద్ శర్మ మరియు పాతికమంది బ్రాహ్మణుల ఆధ్వర్యంలో వేలాదిమంది భక్తుల చేత అంగరంగ వైభవంగా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. కమిటీ అధ్యక్షులు నిమ్మల రవీందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి నవబోతు శ్రీనివాస్ కోశాధికారి యాద అనిల్ కుమార్ ఉపాధ్యక్షులు పాత లక్ష్మీరాజు అయితే బాలకిషన్ పాత ధర్మరాజు ఆర్గనైజింగ్ సెక్రటరీ సిరి గాద దేవచారి కృష్ణ గౌడ్ పాత బాలయ్య ఆశి రెడ్డి కృష్ణారెడ్డి శ్రీనివాస్ లింగాగౌడ్ కమిటీ సభ్యులు వందలాదిగా వేలాదిమంది భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.

అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం..

అదుపు తప్పి డివైడర్?ను ఢీకొన్న కారు





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: అర్ధరాత్రి ప్రయాణం.. ఆపై నిద్ర మత్తు. వెరసి కారు అదుపుతప్పి డివైడర్ ను ఢీకొంది. అదృష్టవశాత్తూ కారులో ఉన్న ఏడాది పాప సహా ఐదుగురికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. భిక్కనూర్ టోల్ ప్లాజా వద్ద శుక్రవారం అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది.
డిచ్ పల్లి దగ్గర కొండాపూర్ గ్రామానికి చెందిన కుటుంబ సభ్యులు హైదరాబాద్ ఎయిర్ పోర్టులో బంధువులకు వీడ్కోలు పలికి తిరిగి స్వగ్రామానికి బయలుదేరారు. కారులో ముగ్గురు పురుషులు, ముగ్గురు మహిళలు, ఏడాది, మూడేళ్ల చిన్నారులు ఉన్నారు. అర్ధరాత్రి సమయంలో ప్రయాణం సాగుతుండగా డ్రైవర్ కు నిద్ర మత్తు కమ్ముకున్నట్లు తెలుస్తోంది. భిక్కనూరు టోల్ ప్లాజా సమీపంలోకి రాగానే కారు అదుపుతప్పి ఒక్కసారిగా డివైడర్ పైకి దూసుకెళ్లింది. డివైడర్ ను ఢీకొనడంతో కారు ముందు భాగం దెబ్బతింది. శబ్దం విని చుట్టుపక్కల వాహనదారులు, టోల్ సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. కారులో ఉన్నవారిని బయటకు తీసి పరిశీలించగా ఎవరికీ గాయాలు కాలేదని తేలింది. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాద సమయంలో ట్రాఫిక్ జామ్ కాగా టోల్ ప్లాజా సిబ్బంది ట్రాఫిక్ క్లియర్ చేశారు. కారు పల్టీ కొట్టి ఉంటే పెనుప్రమాదం సంభవించేదని స్థానికులు పేర్కొన్నారు.

బోదుప్పల్ క్రాంతి కాలనీలో ఘనంగా సదరు సయ్యాట

హైద్రాబాద్ నవంబర్ 14;(నీలగిరి వార్త);బోదుప్పల్ మునిసిపల్ పరిదిలోని క్రాంతి కాలనీలో శ్రీ గోకులం యాదవ సంఘం ఆధ్వర్యంలో సదరు సయ్యాట ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా క్రాంతి కాలనీలో గోకులం యాదవ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మూడేతుల మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ కుల, మతాలకు అతీతం ఒకే వేదికపై అలెగనం చేయడం, ఈ సదర్ 5వ సరి జరుపుకోవడం. అదృష్టం గా బావిస్తున్నాము.
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని క్రాంతి కాలనీలో శ్రీ గోకులం యాదవ సంఘం ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిర్వహించిన యాదవుల సదరు సయ్యాట కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ , మాజీ డిప్యూటీ మేయర్లు స్రవంతి కిషోర్ గౌడ్, కొత్త రవి గౌడ్ పాల్గొన్నారు.
అలాగే మాజీ కార్పొరేటర్లు బింగి జంగయ్య యాదవ్ , గుర్రాల వెంకటేష్ యాదవ్ ,కొత్త చందర్ గౌడ్ , మేడిపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి , యువజన నాయకులు బింగి యోగేష్ , ఉద్యమకారులు విజయ్ , కమిటీ వైస్ ప్రెసిడెంట్ తోకల కిశోర్ యాదవ్, జనరల్ సెక్రటరీ సాటు నరేష్ యాదవ్, గడ్డ తిరుపతి యాదవ్, ట్రెజర్ బోలా ముకేష్, సారాజీ శ్రీనివాస్,ఇనగంటి రవి, విదూరూ యాదవ్, రాజేందర్ యాదవ్ పాల్గొన్నారు.
వీరితో పాటు వివిధ సంఘాలకు చెందిన నాయకులు, ప్రముఖులు, యాదవ సంఘం పెద్దలు, యువకులు, మహిళలు మరియు యాదవ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని సదరు




సయ్యాట కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
ఈ సందర్భంగా యాదవుల ఐక్యత, సంప్రదాయాలు, సంస్కృతి, ఆచార వ్యవహారాలను కాపాడుకుంటూ భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు ఆకాంక్షించారు.

(తెలంగాణ కర్ణాటక సరిహద్దు రోడ్డు)

బషీరాబాద్ అక్టోబర్ 14 ఆదివారం (నీలగిరి)
తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో బషీరాబాద్ మండల్
(నవంద్గీ) గ్రామం నుండి కర్ణాటక
అల్లా కోడ్ కాగ్న నది వరకు 1 ఒక కోటి
10 లక్షల రూపాయలతో రోడ్డు వేయడం జరిగింది
ఈ రోడ్డు కర్ణాటకలోని అల్లా కోడ్ పోతంగల్
వెంకటాపురం నుడుగుంద హబ్లం గ్రామాలకు
వెళ్లడానికి సులభంగా
వెళ్లవచ్చు అని నవంద్గీ గ్రామ సర్పంచ్ శ్రీకాంత్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ వైస్ చైర్మన్ కరుణ అజయ్ ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ



కర్ణాటకకు రావడానికి పోవడానికి ఎంతో మేలు జరిగింది అని చెప్పుకొచ్చారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్స్ మరియు



నరసింహులు క్రిష్టప్ప కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు
ఎమ్మెల్యే గారికి ఎంతో రుణపడి ఉంటామని చెప్పుకొచ్చారు

మునగనూరులో ప్రభుత్వ భూముల పరిరక్షణకు బీజేపీ పోరాటం ఫలించింది

మిగిలిన భూమికి కూడా పూర్తిస్థాయిలో ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి


భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

మాజీ ఎంపీ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్

రంగారెడ్డి జిల్లా నవంబర్ 14;(నీలగిరి వార్త);మునగనూరులో ప్రభుత్వ భూముల పరిరక్షణకు బీజేపీ పోరాటం ఫలించిందని మాజీ ఎంపీ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ అన్నారు.రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని తుర్కయాంజల్ మున్సిపాలిటీ ప్రస్తుత తొర్రూరు డివిజన్ పరిధిలోని మునగనూరులో సుమారు 12 ఎకరాల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్న విషయాన్ని మున్సిపల్ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహ రెడ్డి గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు.
దీనిపై స్పందించిన డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ప్రభుత్వ భూములను కాపాడేందుకు బీజేపీ శ్రేణులతో కలిసి నిరసనలు, ధర్నాలు నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేయడంతో పాటు రెవెన్యూ శాఖ అధికారులతో మాట్లాడి ప్రభుత్వ భూములు భూ బకాసురుల కబ్జాలకు గురికాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.
బీజేపీ నిరంతర పోరాటం ఫలితంగా ప్రభుత్వంలో చలనం వచ్చి సదరు భూమి చుట్టూ కొంత మేర ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం మంచి పరిణామం. అయితే ఇంకా పూర్తిస్థాయిలో కంచె ఏర్పాటు చేయలేదు. మిగిలిన భూమికి కూడా వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేసి 12 ఎకరాల ప్రభుత్వ భూమిని పూర్తిస్థాయిలో రక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
రాష్ట్రవ్యాప్తంగా == ఝఇ నడుస్తుంటే, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో === ఝఇ నడుస్తోందని డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ విమర్శించారు. ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమిస్తూ భూ కబ్జాలకు పాల్పడుతున్న భూ బకాసురులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
ప్రభుత్వాలు వస్తుంటాయి.. పోతుంటాయి. కానీ ప్రభుత్వ భూములు, వాటి సర్వే నంబర్లు ఎక్కడికీ పోవు.. మాయమవ్వవు. ఈరోజు అక్రమంగా భూములు కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టినంత మాత్రాన అవి శాశ్వతంగా సొంతమైపోవు.
రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ భూములను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారు ఎవరైనా సరే చట్టప్రకారం కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. అక్రమ నిర్మాణాలపై బుల్డోజర్ చర్యలు తప్పవని హెచ్చరించారు.

12 ఎకరాల ప్రభుత్వ భూమి పేదల సంక్షేమానికి ఉపయోగపడాలి!

మునగనూరులోని 12 ఎకరాల ప్రభుత్వ భూమిని పూర్తిస్థాయిలో పరిరక్షించి ప్రజా ప్రయోజనాలకు వినియోగిస్తామని తెలిపారు. ఆ భూమిలో



ఆసుపత్రి, పార్క్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన () కింద మోడీ టవర్స్ నిర్మించి పేదలకు, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు, సొంత ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్లు అందించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. అలాగే అర్హులైన మీడియా మిత్రులకు కూడా ఇళ్ల కేటాయింపులో అవకాశం కల్పించే అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు.
ప్రభుత్వ భూములు భూ బకాసురుల ఆస్తులు కావు.. అవి ప్రజల ఆస్తులు. వాటిని కాపాడి పేద ప్రజల సంక్షేమానికి వినియోగించడమే బీజేపీ లక్ష్యం. మునగనూరులోని 12 ఎకరాల ప్రభుత్వ భూమికి పూర్తిస్థాయిలో ఫెన్సింగ్ ఏర్పాటు చేసే వరకు, భూ కబ్జాదారులపై చర్యలు తీసుకునే వరకు బీజేపీ పోరాటం కొనసాగుతుందని డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బోసుపల్లి ప్రతాప్, పాపయ్య గౌడ్, కొత్త రామ్ రెడ్డి, బాచిగాళ్ళ రమేష్, తూళ్ల నరసింహ గౌడ్, కందాల బల్దేవ్ రెడ్డి, అర్జున్ గౌడ్, కారడి అనిల్, నోముల కార్తిక్ గౌడ్, కొంతం బల్ రెడ్డి, అడ్వకేట్ వీణ, యంజాల శ్రీనివాస్ రెడ్డి, నందగిరి సురేష్, కొలన్ రవీందర్ రెడ్డి, ఆరేని నాగరాజు, జ్ఞానేశ్వర్ చారీ, రాజేశ్వరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

కామారెడ్డి పట్టణంలో ఘనంగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: భారతదేశ తొలి ప్రధానమంత్రి, ఆధునిక భారత నిర్మాణానికి పునాదులు వేసిన మహనీయుడు, భారతరత్న పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలను కామారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఐరేని సందీప్ ఆధ్వర్యంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..
భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ స్వాతంత్ర్యం అనంతరం దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు విశేష కృషి చేశారని కొనియాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతం, పారిశ్రామికాభివృద్ధి, శాస్త్ర సాంకేతిక రంగాల పురోగతి, విద్యా విస్తరణకు ఆయన వేసిన పునాదులు దేశ ప్రగతికి ఎంతో దోహదపడ్డాయని పేర్కొన్నారు.

ముఖ్యంగా పిల్లలంటే నెహ్రూకు ఎంతో ప్రేమ ఉండేదని, అందుకే ఆయన జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకుంటు న్నామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పండ్ల రాజు, రాజా గౌడ్, గోనె శ్రీనివాస్, ఇప్ప శ్రీనివాస్, చాట్ల రాజేశ్వర్, భూమని బాలరాజ్, నునావత్ గణేష్, నీట్టు వెంకట్రావు, సిరాజుద్దీన్, సుధాకర్ రెడ్డి, అన్మాల రామ్, కిరణ్, ఇసుక రాజు, ఖదీర్, అజ్మత్, రవి, పర్వేజ్, అన్వర్, కన్నయ్య, అంజద్, హనుమాన్ రవి, నరస గౌడ్, ప్రవీణ్ రెడ్డి, యూనిస్, వెంకటి, ఖుర్షీద్, జమీల్, మోయిన్, సంతోష్ పాటిల్, సమీర్, రఫిక్, శ్రీను, లద్దూరి శ్రీనివాస్, టేక్ రియల్ రాజేష్, ఎజాస్, సలావుద్దీన్, ప్రవీణ్ఉ రదొండ, మరికంటి,స్వామి, సుఫియన్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

Printed by HAMARA WARANGAL PRINTERS AND GRAPHICS Published by GUNDLA SRINIVAS on behalf of GUNDLA SRINIVAS, printed at WARANGAL and published at H-NO: 2-55, PEDDAPUR VENKATAPUR MANDAL, PEDDAPUR, WARANGAL, TELANGANA - 506168. editor CHENNA RAMA KRISHNA.9573317147,8096914960